

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదివారం,13 ఏప్రిల్ 2025 | 8

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా




## ఘనంగా వెంకటేశ్వర స్వామివారి చక్రస్నానం







- శనివారం భక్తజన సంద్రంగా వాడపల్లి క్షేత్రం
- వైభవంగా జరుగుతున్న కళ్యాణోత్సవాలు

**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** కోనసీమ తిరుమలగా భాసిల్లుతున్న శ్రీదేవి భూదేవి సమేత వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి కళ్యాణోత్సవంలో భాగంగా ఆరవరోజు స్వామివారి చక్రస్నానం కార్యక్రమం గౌతమీ గోదావరిలో గురువారం ఘనంగా జరిగింది.ఆలయపరిసరాలన్నీ భక్తుల గోవింద నామస్మరణతో ప్రతి ధ్వనించాయి. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీలో సన్నాయి మేళతాళాలతో తోడ్కొని వెళ్లి గౌతమి గోదావరి చెంతన స్వామివారి చక్రస్నాన కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. పండితులు ఖండవల్లి రాజేశ్వర వరప్రసాద్ ఆచార్యులు ఆధ్వర్యంలో మేలుకొలుపు గౌతమీ నదీ తీరాన నుంచి తీర్థపు బిందె తీసుకొని వచ్చుట, నిత్యార్చన, ప్రధాన హోమములు, మహా పూర్ణాహుతి, గౌతమీ నదీ తీరాన చక్రస్నానం (అవభృథ స్నానము), దిగ్ దేవతా బలిహారణ, ద్రవిడ వేదపారాయణ, నీరాజన మంత్రపుష్పములు, తీర్థ ప్రసాద వితరణ, సాయంత్రం గౌతమీ నదీ తీరాన చౌరసంవాదము, నీరాజన మంత్రపుష్పములు అనంతరం ఆలయంలో బలిహారణ, ధ్వజావరోహణ, తీర్థప్రసాద వితరణ మొదలగు కార్యక్రమాలను కన్నుల పండువగా నిర్వహించారు.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాలను తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈచక్రసాన కార్యక్రమంలో ఆర్డీవో శ్రీకర్ దంపతులు, మండల టిడిపి అధ్యక్షులు

- తరువాయి 2లో..

## ఎఫ్‌సిఐ కాలనీలో పార్క్ అభివృద్ధికి శంకుస్థాపన

- పార్కులు ఆరోగ్యానికి శిక్షణాలయాలు
- కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం



**కాకినాడరూరల్,మేజర్‌న్యూస్ :** కాకినాడ రూరల్ మండలం రమణయ్యపేట ఎఫ్.సీ.ఐ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న పార్క్‌కి రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ శంకుస్థాపన చేశారు.

సుమారు రూ.45 లక్షల జెమిని ఆయిల్స్‌వారి సీఎస్‌అర్ నిధులతో పార్క్‌కి శంకుస్థాపనచేసి నిర్మాణం చేపడుతున్నామన్నారు. కూటమి ప్రభుత్వంలో రోడ్ల నిర్మాణంతోపాటు పార్క్‌లు అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.చాలాచోట్ల శివారు ప్రాంతాల్లో చెట్లు ఉండే చోట బహిరంగంగా మద్యం సేవిస్తూ, గంజాయి సేవిస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగించే వారిపై

- తరువాయి 2లో..

## ఉద్యోగుల ప్రయోజనాలే ముఖ్యం

- రెవిన్యూ అకాడమీ ఏర్పాటు చేయాలి
- పిఆర్సి కమిషనర్ను వెంటనే నియమించాలి
- ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు డిమాండ్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల సూర్యబ్యూరో :** ఉద్యోగుల ప్రయోజనాలే ముఖ్యంగా తాము పనిచేస్తూ ప్రభుత్వానికి అన్ని విధాలుగా సహకరిస్తామని ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు. రెవెన్యూ వ్యవస్థలో వస్తున్న మార్పులు,నూతన సాంకేతికతను తెలియజేసేందుకు రెవెన్యూ ఉద్యోగులకు కోసం ఒక రెవెన్యూ అకాడమీ ఏర్పాటు చేసి వారికి తగు శిక్షణను ఇవ్వాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. తాము పిఆర్సి కోసం పోరాటం చేస్తున్నామని తక్షణమే పిఆర్సి కమిషనర్ను నియమించాలని దీనికిఎటువంటి ఖర్చు ప్రభుత్వానికి అదనంగా అవ్వదని ఆయన చెప్పారు. శనివారం కాకినాడలోని కలెక్టరేట్ ఎదురుగా ఉన్న రెవెన్యూ అసోసియేషన్ భవన్లో బొప్పరాజు రెండు రోజుల పర్యటన నిమిత్తంకాకినాడకు వచ్చారు శుక్రవారం తహశీల్దార్లకు సంబంధించి రెవెన్యూ ఉద్యోగులపై సమీక్ష నిర్వహించగా శనివారం అన్నిశాఖలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీనాయకులతో సమావేశాన్ని నిర్వహించారు.అనంతరం విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బొప్పరాజు మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థను వేగంగా పనిచేయాలని ప్రభుత్వం పారదర్శంగా పనిచేయాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు.

- తరువాయి 2లో..

## ఇంటర్ ఫలితాలలో 'శ్రీ అగస్త్య' విద్యార్థుల హవా






**కాకినాడ,మేజర్‌న్యూస్ :** అనతికాలంలోనే జిల్లాలో తనకంటూ ప్రత్యేకత సాధించిన శ్రీ అగస్త్య విద్యాసంస్థలు ఇంటర్ ఫలితాలలోను తన ప్రత్యేకతను చాటుకుంది. గాంధీనగర్‌లోని శ్రీ అగస్త్య జూనియర్ కళాశాలలో శనివారం సాయంత్రం నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను, అధ్యాపక బృందాన్ని శ్రీ అగస్త్య విద్యాసంస్థల ఛైర్మన్ దొడ్డిపట్ల నాగేశ్వరరావు (డిఎన్ఆర్) అభినందించారు.జూనియర్ ఇంటర్ ఎంపిసిలో గురుపల్లి అలేఖ్య 465/470 మార్కులతో కళాశాల టాపర్గా నిలవగా, 464 మార్కులతో పోలిశెట్టి సూర్యతేజ, ఎలిపే ప్రైజీ ప్రిస్కిల్లా, చీమలకొండ సాయి షణ్ముఖ్ సాత్విక్ లు రెండవ స్థానంలో నిలిచారని,జి. సోమశేఖర్, మారిన చాందినీ అలేఖ్య, సిగిరెడ్డి లాస్య, పట్టాభి రుత్విక్ సుజయ్‌లు 463 మార్కులు, గరుగు జోష్మిత సాహితి 462 మార్కులు, కెవిఎస్.గౌరీ శ్రవణ్, పి.లక్ష్మీ ప్రణతి, కెఎస్ఎన్.మణివర్మ, రేపాటి చరణ్‌లు 461 మార్కులు, వెంటూరి తేజష్ వెంకట సాయి, అనిమిని శ్రీ దర్శిత్ 460మార్కులు సాధించారన్నారు. తమ విద్యార్థులలో 15మందికి 460 మార్కులకు పైబడి, 36మందికి 450 మార్కులకు పైబడి సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తంచేశారు. అలాగే జూనియర్ ఇంటర్ బైపిసిలో సిహెచ్.సత్యవతి,కె.ఆహ్లాద 434/440 మార్కులతో టాపర్లుగా నిలవగా, ఎస్.శ్రేయ, జి.నిఖితలు 433 మార్కులు,

- తరువాయి 2లో..

# అంబేద్కర్ ఎస్సీ బాయ్స్ హాస్టల్ కు సీలింగ్ ఫాన్స్ బహూకరించిన పూర్వ విద్యార్థులు




**కాకినాడ, మేజర్‌న్యూస్ :** రిజర్వేషన్ ఫలాలు అందుకుని సమాజంలో ఉన్నతంగా ఎదిగిన ప్రతి ఒక్కరు పే బ్యాక్ టూ సొసైటీలో భాగంగా పేదరికంలో ఉన్నవారికి తమవంతు సహాయ సహకారాలు అందించాలని రాజమండ్రికి చెందిన ప్రముఖ సామాజిక సేవకులు, అంబేద్కర్ సేవా కేంద్రం వ్యవస్థాపకులు లయన్ డాక్టర్ గుబ్బల రాంబాబు పిలుపునిచ్చారు. కాకినాడ బాలాజీచెరువు సెంటర్ లోగల డా. బి.ఆర్. అంబేద్కర్ ప్రభుత్వ కళాశాల బాలుర వసతి గృహంలో గుబ్బల రాంబాబు, సాంబత్తుల వెంకట్రావుల ఆధ్వర్యంలో వసతి గృహానికి ఫ్యాన్స్ బహుకరణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి భవన పునర్ నిర్మాణకమిటీ అధ్యక్షులు పిల్లి రామారావు అధ్యక్షత వహించగా బి.ఎస్.ఎన్.మూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఇదేవసతి గృహంలో చదువుకుని నేడు ఉన్నత స్థాయికి ఎదిగిన గుబ్బల రాంబాబు, సాంబత్తుల వెంకట్రావు సంయుక్తంగా వసతి గృహానికి 35 సిలింగ్ ఫ్యాన్సును అందించేందుకు ముందుకు వచ్చారు. మొదటి దఫా 50 వేల రూపాయల విలువైన 20 ఫ్యాన్లను నిర్వాహకులకు అందించారు. ముఖ్యఅతిథి బి.ఎస్.ఎన్. మూర్తి చేతుల మీదుగా రాంబాబు, వెంకట్రావు లు వసతి గృహం పునర్ నిర్మాణ కమిటి అధ్యక్షులు పిల్లి రామారావు కు అందజేసారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి జీవిత బీమా సంస్థ విశ్రాంత డివిజనల్ మేనేజర్ బి.ఎస్.ఎన్.మూర్తి మాట్లాడుతూ రిజర్వేషన్ ఫలాలు అందుకుని సమాజంలో రాజకీయంగా, ఉద్యోగపరంగా, ఆర్థికంగా ఎదిగిన ప్రతిఒక్కరు పే బ్యాక్ టు సొసైటీలో భాగంగా పేదరికంలో ఉన్నవారికి చేయుత నివ్వాలని పిలుపునిచ్చారు. రాంబాబు సమాజ సేవ కోసం నెలకు రెండు లక్షల రూపాయలు జీతాన్ని వదిలి స్వచ్ఛంద పదవీ విరమణ చేసి సమాజ సేవకు అంకితమవడం ఆదర్శనీయమని మూర్తి కొనియాడారు. రాంబాబు సేవలను స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో మేము కూడా అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేస్తామని పలువురు వక్తలు సంసిద్ధతను వ్యక్తం చేశారు. అంబేద్కర్ సేవా కేంద్రం వ్యవస్థాపకులు రాంబాబు మాట్లాడుతూ అంబేద్కర్ భవన్లో చదువుకున్న దివంగత లోక్‌సభాపతి జీఎంసీ బాలయోగి స్ఫూర్తితో తామ సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. రాజమండ్రి కేంద్రంగా విద్యార్థులు, వృద్ధులు, వీధి వ్యాపారులు, దివ్యాంగుల కోసం పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. సమాజంలో అవసరార్థులను ఆదుకునేందుకు అందరూ చేయి చేయి కలపాలని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులను రాంబాబు కోరారు. అంబేద్కర్ ఆశించిన అందరికీ విద్య చేరాలనే నినాదంతో ఆయన జీవిత చరిత్రను విద్యార్థులకు కావలసిన విద్య సంబంధిత ఉపకరణాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రిన్సిపాల్ చంద్రరావు, దడాల నాగేశ్వరరావు, మారెళ్ళ శ్రీనివాసరావు, శేఖర్, రమేష్, కలవల వెంకటేశ్వరరావు, ప్రభుదాసు తదితరులు పాల్గొన్నారు.

# గోవుల మృతిపై హిందువుల మధ్య చిచ్చుకు వైసీపీ కుట్ర

## - టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే బాబా

**కాకినాడ, మేజర్ న్యూస్ :** తిరుపతి వేంకటేశ్వరుని భక్తుల మనోభావాలు దెబ్బ తీసేలా టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి వ్యాఖ్యలు చేసి మతవిద్వేషాలను రెచ్చగొడుతున్నారని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా వ్యాఖ్యానించారు. తిరుపతిలోని టీటీడీ గోశాలలో గత మూడు నెలలలో సుమారు 100 గోవులు చనిపోయాయని చేస్తున్న ప్రచారంలో ఎంత మాత్రం నిజం లేదన్నారు. శనివారం కాకినాడలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో పెంకే బాబా విలేకరులతో సమావేశం నిర్వహించారు. సందర్భంగా బాబా మాట్లాడుతూ గోశాలలో ఆవులన్నీ క్షేమంగా ఉన్నాయి వివిధ కారణాలతో ప్రతినెలా 10 గోవులు చనిపోతుంటాయని వాటి ఆలనా పాలనా చూడ్డానికి సుమారు 260మంది సిబ్బంది గోశాలలో పనిచేస్తున్నారన్నారు. 2688 గోవులు గోశాలలో క్షేమంగా ఉన్నాయని చెప్పారు. భూమన చైర్మన్గా వున్నప్పుడు అన్యమత ప్రచారానికి పరోక్షంగా అనుమతులు ఇవ్వడం మరచిపోయారా అని ప్రశ్నించారు. దయచేసి భక్తుల మనోభావాలు గౌరవించాలని కోరుతున్నామన్నారు. భూమన తన కుమార్తెకు క్రిస్టియన్ పద్ధతిలో వివాహం జరిపించారని ఆయన తాను నాస్తికుడినని చెప్పిన సంగతిని



బాబా గుర్తు చేశారు. వెంకటేశ్వర స్వామి వారి విగ్రహం రాతి బొమ్మని చెప్పు విసిరినా ఏమీ కాదంటూ ఆయన చేసిన వ్యాఖ్యలను పెంకే గుర్తు చేశారు. టీటీడీ గోశాలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన భూమన పైన కేసు వేసేందుకు న్యాయ కోవిదులను సంప్రదిస్తున్నట్లు పెంకే బాబా చెప్పారు.ఈ సమావేశంలో టీడీపీ నాయకులు పెంకే సత్యానారాయణ, ములసా నాగేశ్వరరావు, ములసా బాబూరావు, పెంకే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యపానం వలన వచ్చే దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమం







**తాళ్ళరేవు, మేజర్‌న్యూస్ :** కాకినాడ రూరల్ మండలం, వాకలపూడి గ్రామంలో యాదవపేరు కమ్యూనిటీ హాలు నందుగల స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ వద్ద మద్యంతాగడం వల్ల వచ్చే దుష్పరిణామాలపై ఏర్పాటయిన 'కేర్' (కమిటీ ఫర్ ఆల్కహాల్ ఎవేర్‌నెస్ అండ్ రెస్పాన్సివ్ ఎడ్యుకేషన్) జిల్లాస్థాయి కమిటీ ఆధ్వర్యంలో మద్యపానం వలన కలిగే స్వల్పకాలిక, దీర్ఘకాలిక దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమం, ర్యాలీ మరియు అవేర్‌నెస్ వాక్ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మద్యం తాగుట వలన వచ్చే దుష్పరిణామాలపై అవగాహన కలిగించారు. డి-అడిక్షన్ సెంటర్ మరియు నవోదయం నాటుసారాయి నిర్మూలన కార్యక్రమాన్ని ప్రజలకు వివరించారు. నవోదయం వివరాల పాంప్లేట్లను పంపిణీచేసి, అనంతరం అవగాహన ర్యాలీని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చేయూత ఎన్‌జివో, వాకలపూడి గ్రామ పెద్దలు, జనసేన మండల కార్యదర్శి జి.చిన్నారావు, కణితి శ్రీనివాస్, సందిపత్తి తాతబ్బాయి, బుడి వెంకటేశ్వర్లు, పైలసత్తిబాబు మరియు స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్‌లో ఉన్న మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ డా.వై.చైతన్యమురళి, జిల్లా ప్రొహిబిషన్ & ఎక్సైజ్ అధికారి ఎం.కృష్ణకుమారి,అసిస్టెంట్ ప్రొహిబిషన్&ఎక్సైజ్ సూపరింటెండెంట్ కాకినాడ ఎం.జె మౌనిక, ఇన్‌స్పెక్టర్లు కె.రామ్మోహనరావు,టి.నిరంజనరావు,ఎస్సైలు ఎం.వి.వి.బి. కుమార్,కె.మోహనరావు,ఎం.డి.ఆలి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వెంకటేశ్వర స్వామివారిచక్రస్నానం

మొదటిపేజి తరువాయి

ముదునూరి వెంకటరాజు పాల్గొన్నారు. శనివారం కావడంతో ఆలయ పరిసరాలన్నీ భక్తులతో కిక్కిరిసాయి. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, సిబ్బంది పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డిసి మాట్లాడుతూ కళ్యాణోత్సవాల్లో భాగంగా చక్రస్నానం కార్యక్రమం శనివారం కావడంతో భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్నందున ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. శనివారం స్వామివారి ఆదాయం రూ.50 లక్షలు సమకూరుంది.

## ఎఫ్‌సిఐ కాలనీలో పార్క్ అభివృద్ధికి శంకుస్థాపన

మొదటిపేజి తరువాయి

పోలీస్‌శాఖ కఠినంగా వ్యవహరిస్తుందని, బహిరంగ ప్రదేశాల్లో ఉన్నచెట్లను తొలగించి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా అడ్డుకట్ట వేసే ప్రయత్నం చేస్తున్నారని అనితెలిపారు. ఈ కార్యక్రమంలో జెమిని కంపెనీ అధికారులు, కూటమి నాయకులు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

## ఉద్యోగుల ప్రయోజనాలే ముఖ్యం

మొదటిపేజి తరువాయి

అన్ని శాఖలలో ప్రభుత్వానికి రెవెన్యూ చాలా కీలకమైందని ఇందులో నైపుణ్యం ఉన్న ఉద్యోగులు క్రింది స్థాయి వారు లేకపోవడంతో పనులు ఆలస్యమై ప్రజల్లో తమ శాఖకు చులకన భావం ఏర్పడిందన్నారు. మారే చట్టాల పైన శిక్షణ ఇచ్చేందుకు రెవెన్యూ అకాడమీ ఏర్పాటు చేసి ఇలా ప్రతి ఆరు నెలలకు ఒకసారి విఆర్‌ఓ, ఆర్ఐ, డిప్యూటీ కలెక్టర్లకు శిక్షణ ఇవ్వాలన్నారు. రెవెన్యూ కార్యాలయాల నిర్వహణకు ప్రభుత్వం నెలకు 200 రూపాయలు ఇస్తుందని, అలాగే వాహన నిమిత్తం 15 వేల రూపాయలు, ప్రోటోకాల్కు అసలు నిధులే విడుదల చేయట్లేదని చెప్పారు. అలాగే వివిధ కారణాలు రీత్యా కోర్టు కేసులకు తహశీల్దార్ హాజరైనప్పుడు సుమారు 5 మందిపై ప్రతివాది కేసు నమోదు చేస్తారని వారి కోసం మరో 50 వేలు ధరావత్తు కట్టాలని వీటిని ప్రభుత్వం ఇవ్వటం లేదన్నారు. రాష్ట్రంలో 15వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులు ఉంటే వారిలో 2వేల మాత్రమే రెగ్యులర్ చేశారని మిగిలిన వారు చాలా ఆందోళనలో ఉన్నారన్నారు. అలాగే ఔట్సోర్సింగ్ ఉద్యోగులు తొలగిస్తారేమోనన్న భయములో ఉన్నారని అందువల్ల వారికి భరోసా కల్పించాలన్నారు. ఆప్కాస్ ద్వారా నియామకం పొందిన వారికి ఏజెన్సీ మార్పు చేస్తారేమోనని ఆందోళనగా ఉన్నారన్నారు. వారికీ కూడా ఉద్యోగులకు భరోసా కల్పించాలన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఐఆర్ ఇవ్వాలని, మూడు డిఎలు ప్రస్తుతం పెండింగ్ ఉన్నాయని అంతకు ముందు ప్రభుత్వంలో ఆరు పెండింగ్లో ఉన్నాయన్నారు. అలాగే గత అక్టోబర్ నెల నుంచి గ్రాడ్యుటీని ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. ప్రభుత్వాన్ని అడిగితే ఆర్టీసీ కార్పొరేషన్ అడగమని కార్పొరేషన్ని అడిగితే ప్రభుత్వానికి అంటూ వారి సమస్యలను దాటవేస్తున్నారని బొప్పరాజు చెప్పారు.ఈ సమావేశంలో రెవెన్యూ సర్వీసెస్ రాష్ట్ర అధ్యక్షుడు పితాని త్రినాధరావు, ఏపీజేఏసీ అమరావతి రాష్ట్ర అసోసియేట్ చైర్మన్ టీవీ ఫణి పేర్రాజు, ప్రభుత్వ డ్రైవర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సంసాని శ్రీనివాసరావు, ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పిఎస్ఎస్ఎన్వీ శాస్త్రి, రాష్ట్ర రెవెన్యూ సర్వీసెస్ ప్రధాన కార్యదర్శి రామిశెట్టి వెంకట రాజేష్, ఏపీ జేఏసీ అమరావతి కాకినాడ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి ఎన్విఎస్ఎస్ఆర్కే దుర్గాప్రసాద్, రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ కాకినాడ జిల్లా శాఖ కార్యదర్శి ఎస్ రామ్మోహన్, ఉమెన్స్ వింగ్ చైర్మన్ సిహెచ్ సంధ్యారాణి, ప్రధాన కార్యదర్శి పి.శిరీష తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో 'శ్రీ అగస్త్య' విద్యార్థుల హవా

మొదటిపేజి తరువాయి

కె.లతిక,కె.సాయి అభిరామ్లు 431 మార్కులు సాధించారన్నారు. సీనియర్ ఇంటర్ ఎంపిసిలో కాళ్ల ఛాయ చరిష్మా 988/1000 మార్కులతో టాపర్గా నిలవగా, పి.హాసిని 982 మార్కులు సాధించారన్నారు. సీనియర్ ఇంటర్ బైపిసిలో వి. సువర్ణ లక్ష్మి 982/1000 మార్కులతో టాపర్ గా నిలవగా, జివిఎస్.సూర్య సంహిత్ 972 మార్కులు సాధించారన్నారు. సీనియర్ ఇంటర్ ఎంపిసి మరియు బైపిసిలలో 29 విద్యార్థులు 950 మార్కులకు పైబడి సాధించడం పట్లఆనందంవ్యక్తం చేశారు. అతి తక్కువ మంది విద్యార్థులతో తమ కళాశాల ఉత్తమ ఫలితాలు సాధిస్తుందన్నారు. ఇంటర్ ఫలితాలలో తమకళాశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించడానికి కారకులైన అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బందికి ఛైర్మన్ దొడ్డిపట్ల నాగేశ్వరరావు (డిఎస్ఆర్) అభినందనలు తెలియజేశారు.

# ఇంటర్ ఫలితాలలో 'ఆదిత్య' విద్యార్థులు జయకేతనం









**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఎపి ఇంటర్ బోర్డ్ ప్రకటించిన ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో ఆదిత్య జూనియర్ కాలేజ్ విద్యార్థులు అద్భుత ఫలితాలతోపాటు అత్యధిక శాతం ఉత్తీర్ణతను సాధించారు. జూనియర్ ఇంటర్‌లోఎంపిసి విభాగంలోవై.ప్రసన్నాంబిక, బి.లక్ష్మి సంజన, కె.బాల వెంకటేశ్వరరావు,తాడి మాధవి 470 మార్కులకుగాను 466 మార్కులు నలుగురు విద్యార్థులు సాధించి రాష్ట్రంలో అత్యుత్తమ స్థానాన్ని దక్కించుకొన్నారు. అదే విధంగా 465 మార్కులు 16 మంది విద్యార్థులు సాధించారు.బైపిసి విభాగంలో టి.సాహితి, బి.అనిత 440 మార్కులకుగాను 435 మార్కులు సాధించారు. అదేవిధంగా 434 మార్కులు ఒకరు,433మార్కులు ఇద్దరు, 432 మార్కులు ఎనిమిదిమంది విద్యార్థులు సాధించారు. ఎంఈసీవిభాగంలో పి.వెన్నెల 500 మార్కులకుగాను 491 మార్కులు ఒకరు, 490 మార్కులు నలుగురు, 489 మార్కులు ఒకరు విద్యార్థులు సాధించారు.సీనియర్ ఇంటర్‌లో ఎంపిసి విభాగంలో ఎన్.సవిత1000 మార్కులకుగాను 992 మార్కులు, షేక్ అసిన్, కె.యాస్మిన్ షేక్ 1000 మార్కులకుగాను 991 మార్కులు సాధించి రాష్ట్రంలో అత్యుత్తమ స్థానాన్ని దక్కించుకున్నారు. అదే విధంగా 990 మార్కులు నలుగురు, 989 మార్కులు ఏడుగురు, 988 మార్కులను ముగ్గురు విద్యార్థులు సాధించారు. బైపిసి విభాగంలో టి.వై. ప్రియ, పి.బి.వి.ఎల్. సుహృధి 1000 మార్కులకుగాను 989 మార్కులు ఇద్దరు విద్యార్థులు సాధించారు. అదేవిధంగా, 988 మార్కులు ఒకరు, 987 మార్కులు ఇద్దరు, 986 మార్కులు ఒకరు, 985 మార్కులు ఒకరు సాధించారు. ఎంఈసీ విభాగంలో ఎన్.ఎన్. దుర్గ చంద్రిక 1000 మార్కులకుగాను 980 మార్కులు సాధించారు. ఎమ్.డి. త్రిపుర నాగ శ్రీ 976 మార్కులు, 974 మార్కులు ఒకరు సాధించారు.ఇంటర్ ఫలితాలలో ఘనవిజయాన్ని సాధించిన విద్యార్థులకు ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ ఎన్.శేషారెడ్డి అభినందనలందజేసారు. విజేతలు విద్యారంగంలో అనన్య సామాన్యమైన ప్రతిభను కనపరుస్తూ జీవితంలో ఉన్నతస్థానాన్ని అధిరోహించాలని ఆశిస్తూ ఆదిత్య విద్యాసంస్థల సెక్రటరీ ఎన్.కె.దీ పక్‌రెడ్డి, వైస్‌ఛైర్మన్ శ్రీఎన్.సతీష్‌రెడ్డి, జూనియర్ కాలేజెస్ కోర్డినేటర్ కె.లక్ష్మీ ్మకుమార్, డైరక్టర్లు ఎస్.వి. రాఘవరెడ్డి, ఎస్.పి.గంగిరెడ్డి, ఐ.ఐ.టి ప్రిన్సిపాల్ జె.మెయినా మరియు ఆదిత్య నిర్వహణలో గల ఇతర కేంద్రాలలో గల కళాశాలల ప్రిన్సిపాల్స్ అత్యధిక గ్రేడ్‌లను సాధించిన విద్యార్థులను,ఉత్తమశిక్షణనందించిన అధ్యాపక వర్గాన్ని అభినందించారు.

# బోడపాటి కాంతానికి గౌరవ డాక్టరేట్ అవార్డు



**తుని, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తుని మండలం వీరవరపుపేటకు చెందిన సామాజిక సేవ దృక్పథంతో సమాజానికి ఏదో చేయాలనే దృక్పథంతో బోడపాటి కాంతం శ్రీకాంత్ స్పీచ్ తెరపి ఇయర్ రింగ్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి ఎంతోమంది మన్ననలు పొంది అనేక రకాల సేవ అవార్డులు తీసుకున్నారు. తాజాగా ఆఫ్రికాలోని ఎపిక్ బైబిల్ మిషన్ వారితో గురువారం విశాఖపట్నంలో ఎపిక్ బైబిల్ మిషన్ వారి ద్వారా వందన ఆర్గనైజేషన్ రాష్ట్రంలోని పలు సేవా కార్యక్రమంలో నిమగ్నమైనవారిని గుర్తించి తుని పట్టణానికి చెందిన బోడపాటికి కాంతం గత 30 సంవత్సరాలుగా చేసిన సేవా కార్యక్రమాలు గుర్తించి ఆమెకు గౌరవ డాక్టరేట్ అవార్డును అందించారు. ఆమెకు అవార్డు రావడం పట్ల కుటుంబ సభ్యులు నాగ శ్రీవల్లి, హేమ కాంత్, వేద కాంత్, ముంతా సుమతి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఆమెని సన్మానించుకున్నారు.

# ఆదివాసీల పేన్ పండుగ ఏప్రిల్ 13 నుండి ప్రారంభం

**- ఏప్రిల్ 14 నుండి 21 వరకు సేవా యాత్ర**
**- ఏప్రిల్ 22, మంగళవారం పోతనపల్లిలో ప్రధాన పండుగ**




**చింతూరు, మేజర్ న్యూస్ :** చింతూరు మండలంలోని పోతనపల్లి గ్రామంలో ఆదివారం పెన్ పండుగ ప్రారంభం కానుందని, ఆదివాసీలు పెద్దలు తెలియజేశారు. రక్త సంబందికుల మానవ సంబంధల ఆధారంగా జాతి నిర్వచన - సామజిక నిర్మాణ వైభవానికి ప్రతీక ఐన భారతదేశ చారిత్రక గోండ్వాన రాజ్య మూలవాసి ఐన కోయ జాతి, నాగ వంశ, పారేడు (7 వ) గట్ట గోత్రం, మడివి కుటుంబ ఆనాల్ పేన్ (ఇళవేలుపు) "అందల్ కోస" పెద పండుగ - ఈ నెల 13 న ఆదివారం చింతూరు మండలం పోతనపల్లి గ్రామంలో గణంగా జరుగుతుందని, తరతరాలుగా కొలుస్తున్న వెల్పుల ప్రతీకలైన జెండాలు, జెండా కర్రలు స్తావరాల నుండి అగమనంతో పేన్ పండుగ ప్రారంభం ఔతుందని ఏప్రిల్ 22, మంగళవారం అసలు పండుగ, మొక్కుల చెల్లింపులు, మడివి వారి బంతి ఉంటాయని, ఈ పండుగలో మడివి కుటుంబాలతోపాటు మేన వారు, ఆడపడుచులు, వియ్యాల వారు, కోయ వారసులు బందు మిత్రులు, శ్రేయోభిలాషులు భక్తి శ్రద్దలతో హాజరై విజయవంతం చేయాలని పండుగ నిర్వాహక బాద్యులు మడివి నెహ్రూ పిలుపునిచ్చారు. ఇది మడివి కుటుంబ పండుగ మాత్రమే కాదని కోయ జాతి వారసత్వ ప్రతీక అని, ఇది పూర్వికులకు వరుసలు చేసే సంస్మరణ పండుగ అని స్పష్టం చేశారు. ఈ పండుగలో ఏప్రిల్ 14 నుండి 21 వరకు 8 రోజులపాటు ఆంధ్ర, ఒడిషా రాష్ట్రాలలో మడివి వారసులు ఉన్న వివిధ గ్రామాలలో ఉన్న వేల్పుల గద్దెలు సందర్శిస్తూ, మడివి కుటుంబాల గృహ శాంతి సేవా సందర్శనలతో పాటు తప్పార్ తీరుస్తూ, సుంకు సేకరణతో సేవా యాత్ర సాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పోతనపల్లి గ్రామ పెద్ద, గద్దె వడ్డె ఐన మడివి బాబురావు మాట్లాడుతూ ఈ సేవయాత్ర ఏప్రిల్ 14, ఆదివారం ఉదయం చింతూరు మండలంలోని పోతనపల్లి నుండి బయలుదేరి ఏప్రిల్ 16 వరకు బురదగూడెం, పెద సీతనపల్లి, గౌళ్ళకోట, మర్కగుండెం, లక్కవరం, గొడ్లగూడెం, గూడూరు, కొత్తపల్లి చేరుకొని, ఏప్రిల్ 17 న కొత్తపల్లి నుండి సీలేరు అవతలికి దాటి ఒడిషా రాష్ట్ర మల్కాన్గిరి జిల్లా కుయ్గొండ, బువ్వాల్, పెల్బైల్ మీదుగా ఏప్రిల్ 20 కి తోంకెల్ లో ఉన్న గద్దెలు చేరుకొని ఏప్రిల్ 21 న సోమవారం ఒడిషా మడివి కుటుంబాల మొక్కులు, పూజలు, సేవలు అందుకుంటుంది. సాయంత్రానికి ఒడిషా లోని ఉర్వేల్ గ్రామంలో బసచేసి ఏప్రిల్ 22, మంగళవారం ఉదయం మోటు మీదుగా ఆంధ్రలోకి ప్రవేశించి కుయ్యూరు వద్ద శబరి నదిలో పవిత్ర గంగ స్నానం ఆచరించిన ఆనాల్ పేన్ నేరుగా పోతనపల్లి ప్రధాన గద్దెలు చేరుకోవడంతో ప్రధాన పండుగ సంబరం మొదలౌతుంది. మధ్యాహ్నం నుండి రక్త సంబంధికుల, వారసుల, బందుపరివారం మొక్కులు, పూజలు, సేవలు ముగించుకుని పవిత్ర సుంక్ అందించి సాయంత్రానికి జాతర ముగుస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మడివి సుబ్బారావు, మడివి రాజయ్య, మడివి శ్రీను, మడివి శంకర్, మడివి సాయి తదితరులు పాల్గొన్నారు.

# జాతరలో యువకుల మధ్య ఘర్షణ

**- ఇద్దరికి తీవ్ర గాయాలు**





**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని పొడగట్లపల్లి గ్రామంలో గల గ్రామదేవత పోలేరమ్మ జాతరలో తలెత్తిన యువకుల మధ్య తలెత్తిన వివాదం కొట్లాటకు దారి తీయడమే కాకుండా కత్తులు దూసుకునే స్థాయికి వెళ్ళింది, పోలీసులు తెలిపిన కథనం ప్రకారం డీజే పార్టీలో పాటలకు ఒక సామాజికవర్గం యువకులు తమకు నచ్చిన పాటలను ప్లే చేయమని అడగగా అందుకు వారు నిరాకరించారు, అంతేకాకుండా మీ ఏరియా వచ్చినప్పుడు మీరు అడిగిన పాటలు తప్పకుండా ప్లే చేస్తామని చెప్పడంతో ఆగ్రహించిన మరో సామాజికవర్గం వారు దురుసుగా ప్రవర్తించడంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడి శనగపూడి దిలీప్ కుమార్, కుసం పూడి జ్యోతి శివసాయి ప్రకాష్ పృథ్వీరాజ్ అనే యువకులను విచక్షణ రహితంగా పదునైన బ్లేడ్‌తో దాడి చేయడంతో తీవ్రంగా గాయఎ డ్డారు. వీరిని కొత్తపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రజలు నుండి సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకి చేరుకుని ఇరు వర్గాలను చెదరగొట్టారు. మా వర్గం వారిపైనే మీరు చేయి చేసుకుం టున్నారు వేరే వర్గం వారిని పట్టించుకోవడం లేదంటూ కొంతమంది యువకులు తిరగబడినట్లు తెలుస్తుంది. దాడి చేసిన సరిపెల్ల కిరణ్ బాబు బులా దిలీప్, పులిదిండి వంశీ రొక్కల నాగరాజు వగైరాలను అదుపులోకి తీసుకుని వీరిపై 133/2025, అండర్ సెక్షన్ 118(1 )ఆర్/వెయిట్ 3(5) రావులపాలెం బిఎన్ఎస్ నెంబర్‌గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఇంటర్ ఫలితాలలో 'నారాయణ' జయకేతనం



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** శనివారం విడుదల చేసిన ఇంటర్ మీడియట్ ఫలితాలలో కాకినాడ నారాయణ జూనియర్ కాలేజి విద్యార్థులు అద్భుత ఫలితాలతో పట్టణంలో నెం.1 స్థానంలో నిలిచి విద్యాబోధనలోనే తమకు ఎవరు సాటి లేరు అని నిరూపించుకుంది. మొదటి సంవత్సరం ఫలితాలలో ఎంపిసి విభాగంలో 470 మార్కులకుగాను బి.వెంకట పద్మావతి అనే విద్యార్థి 467 మార్కులతో పట్టణంలో మొదటి స్థానంలో, రాష్ట్రంలో రెండవ స్థానంలో నిలిచింది. అదే విధంగా కర్రి స్పందన 466, ఇ.మేఘన సాన్వి 466 మార్కులు సాదించారు మరియు 465 మార్కులతో 5 మంది విద్యార్దులు, 464 మార్కులతో 12 మంది విద్యార్థులు, 460పైన 66 మంది విద్యార్దులు సాధించి పట్టణంలోనే అగ్రస్థానంలో నిలిచింది. బైపిసి విభాగంలో 440 మార్కులకు గాను పి. పావని విష్ణుప్రియ 435 మార్కులు, కె.వీర ప్రియ 433 మార్కులు సాధించారు. అదే విధంగా 430పైన మార్కులు 8మంది విద్యార్థులు సాదించి పట్టణం లోనే అగ్రస్థానంలో నిలిచి మంచి ఉత్తీర్ణత శాతంతో అత్యుత్తమ స్థానంలో కాకినాడ నారాయణ విద్యాసంస్థల యాజమాన్యం తెలియజేసారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి డిజిఎంఎస్.డి.వి.క్రిష్ణ,డీన్ బి.వి.ఎస్.కె. చలపతి, ప్రిన్సిపాల్స్ ఎస్.కిరణ్, డి.శ్రీనివాస్, జి.శ్రీను పి.రామయ్య, టి.రాజేష్ శుభాకాంక్షలు తెలియజేసారు.

## శ్రీ స్వామివార్కి చక్రవారి వసంతోత్సవం



**పెద్దాపురం, మేజర్ న్యూస్:** పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామి వారి కళ్యాణ ఉత్సవాలలో భాగంగా శనివారం దేవస్థాన కార్యనిర్వాహ ణాధికారి వడ్డి శ్రీనివాసరావు పర్యవేక్షణలో స్వామివార్కి దేవస్థాన అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణా చార్యులు ఆధ్వర్యంలో చక్రవారి వసంతోత్సవం,బుక్కా పండుగ, పూర్ణాహుతి, ధ్వజా అవరోహణ కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ మొయిళ్ళ కృష్ణమూర్తి, గ్రామస్థులు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాల ఉత్తమ ఫలితాలు


సౌమ్యశాలిని, బైపిసి 982 మార్కులు


పి.దుర్గాప్రసన్న , ఎంపిహెచ్‌డబ్ల్యు 965/1000


కె.విజయలక్ష్మి బైపిసి 412/440


కె.అరుణ, ఫస్ట్ సిఎస్ఈ 483/500


ఎన్.ఇందు ఫస్ట్ ఎంపిసి 454/470

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ జూనియర్ కళాశాల రాజమహేంద్రవరం ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించి కళాశాలకు పేరు ప్రతిష్ఠలు తెచ్చిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ ఎన్ఎస్వీఎల్ నరసింహం ఒక ప్రకటనలో అభినందించడం జరిగింది. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అత్యుత్తమ శిక్షణఇచ్చినకళాశాల్ల అధ్యాపకులను ఆయన అభినందించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల రాజమహేంద్రవరం విద్యార్థులు జనరల్ విభాగంలో ప్రథమ సంవత్సరం నందు 363 మందికి 201 మంది ఉత్తీర్ణులై 55 శాతం, ద్వితీయ సంవత్సరం నందు 353 మందికి గాను 247 మంది ఉత్తీర్ణులై 70% ఫలితాలు సాధించారన్నారు. అదేవిధంగా ఒకేషనల్ విభాగంలో ప్రథమ సంవత్సరం నందు 359 మంది గాను 225 మంది మంది ఉత్తీర్ణులై 63%, ద్వితీయ సంవత్సరం 290 మందికి గాను 210 మంది ఉత్తీర్ణులై 72 శాతం సాధించినట్లు తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో బైపిసి గ్రూపులో జే సౌమ్య శాలిని 982 మార్కులు సాధించి కళాశాల ప్రథమ స్థానం పొందారు . ఆర్ట్స్ గ్రూపులో 971 మార్కులతో వి శ్రీలక్ష్మి, ఎంపీసీ గ్రూపులో 970 మార్కుల తో ఎం.ప్రవల్లిక, ఎం పి హెచ్ డబ్ల్యు గ్రూపులో 965 మార్కులతో పి దుర్గా ప్రసన్న ఉత్తమ ఫలితాలు సాధించారు. మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపులో 454 మార్కులుతో ఎన్. ఇందు బైపిసి గ్రూపులో 412 మార్కులతో కే. విజయలక్ష్మి, సీఈసీ గ్రూపులో 456 మార్కులతో పి. శేష దుర్గా శైలజ, ఒకేషన్ గ్రూపులో కంప్యూటర్ సైన్స్‌లో 483 మార్కులతో కే .అరుణ, ఏం టి ఎల్ గ్రూపులో 481 మార్కులతో ఓ . లక్ష్మీ సంధ్య, ఎంపీ హెచ్ డబ్ల్యూ గ్రూప్ 475 మార్కులతో ఎన్ .కావ్యా ంజలి మంచి ఫలితాలు పొంది ఉన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ పి.త్రినాధరాజా, ఏజీఎంసి బి. రామకృష్ణ, ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

# ఇంటర్ ఫలితాలలో సత్తా చాటిన ఏపీఆర్ విద్యార్థినులు




## – 909 మార్కులతో వీర భవాని మండల పస్ట్

**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** ఇంటర్ ఫలితాల్లో రాజవొమ్మంగి గురుకుల బాలికల కళాశాలకు చెందిన విద్యార్థులు మండలం లోనే ప్రథమ స్థానంలో నిలిచి సత్తాచాటారు. ఎం వీర భవాని ఎంపీసీలో 909 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. అలానే బైపిసిలో వై త్రిసా రమాదేవి 900 మార్కులు, హెచ్ ఈ సీలో ఎల్ దేవి మౌనిక807 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. ఇంటర్ సెకండ్ ఇయర్ 126 కు 97 మంది ఉత్తీర్ణత సాధించి 77%, ఇంటర్ ఫస్టియర్ 132 మందికి 77 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 58% పాస్ అయినట్లు కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యేశ్వరరావు తెలిపారు. తమ కళాశాలను ఇంటర్ ఫలితాలుప్రథమ స్థానంలో నిలిపిన విద్యార్థులను ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం, కళాశాల అధ్యాపకులు అభినందించారు. ఫస్ట్ ఎంపీసీ 385 , బైపిసి 407, హెచ్ ఈ సి 403 మార్కులతో విద్యార్థులు కళాశాలలో ప్రథమ స్థానంలో నిలిచారన్నారు.

అలానే ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెంది ఇంటర్ సెకండ్ ఇయర్‌ఎంపీసీలో పి. హేమంత్ కుమార్ 800 మార్కులు, బైపిసిలో ఇంద్ర ప్రియదర్శిని 860 మార్కులు, సీఈ సీలో శివ ప్రశాంత్ 632, హెచ్ ఈ సి ప్రసాద్ 605 మార్కులు , సి ఎస్ ఈలో శివ కుమార్ 779 మార్పులుతో కళాశాలలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు ప్రిన్సిపాల్ శిరీష తెలిపారు. ఇంటర్ సెకండ్ ఇయర్‌లో 136 మందికి 64 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 50%, ఫస్ట్ ఇయర్ లో122 మందికి 61 మంది ఉత్తీర్ణులై 50% పాస్ అయినట్లు ఆమె తెలిపారు. ఒకేషనల్ విద్యలో 16 మంది విద్యార్థులకు 13 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారన్నారు.

# ఉపాధి కూలీలకు వేతన బకాయిలు చెల్లించాలి

## – ఎపి వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** ఉపాధి కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించాలని, వేతన బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి కెఎస్ శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మధ్యాహ్నం పి. రాయవరం గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల సమావేశం సంఘం నాయకులు ఊబా బుల్లబ్బాయి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె. ఎస్. శ్రీనివాస్ మాట్లాడుతూ... జిల్లాలో ఏప్రిల్ నెల నుండి కూలీల అందరికీ పనులు కల్పించాలని, జిల్లా అధికారులు చెప్తున్న క్షేత్రస్థాయిలో కూలీలందరికీ నేటికీ పనులు కల్పించడంలేదన్నారు. చేసిన పనులకు గత 11 వారాలుగా ఉపాధి డబ్బులు చెల్లించకపోవడం చాలా దుర్మార్గమని, ఉపాధి కూలీలు ఎలా బతుకుతారని బకాయిల చెల్లించకపోతే జీవన ఆధారం ఎలా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఉపాధి కూలీలకు వారం వారం ప్లే స్లిప్పులు ఇవ్వాలని, ఉపాధి ప్రాంతంలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి కార్మికులకు కూలి రూ.7 పెంచి, గ్యాస్ సిలిండర్ పై రూ. 50 పెంచడం అన్యాయమన్నారు. ఉపాధి హామీ కార్మికులకు 150 రోజులు పనులు, 400 రూపాయలు రోజు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే .సింహాచలం, నాయకులు రుద్రవరపు భూలోకం, కాల్దారి రాఘవ, సింహచలం, బత్తుల నాగరాజు, సత్యవతి, దర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలలో పిఠాపురం విద్యార్థుల విజయం



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** విశాఖపట్నంలో జరిగిన రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలలో పిఠాపురం విద్యార్థులు విజయం సాధించి 2 పథకాలు సాధించారు. ఆంధ్రప్రదేశ్ బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఐ. వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో శనివారం విశాఖపట్నం పోర్టు స్టేడియంలో జరిగిన 7వ రాష్ట్రస్థాయి యూత్ ఉమెన్ బాక్సింగ్ పోటీలలో 80ం కేజీల ఓపెన్ విభాగంలో జే.ఐశ్వర్య సూర్య దీపిక రజిత పథకం. 70 కేజీల విభాగంలో ఏ ఎస్ ఎస్ వైష్ణవి కాంస్య పథకం సాధించారని కోచ్ పి. లక్ష్మణరావు తెలిపారు. గెలుపొందిన విజేతలను జిల్లా క్రీడల అభి వృద్ధి అధికారి బి.శ్రీనివాస్ కుమార్, ఆంధ్రప్రదేశ్ ఒలంపిక్ అసోసి యేషన్ మాజీ ఉపాధ్యక్షులు కె.పద్మనాభం మరియు పలువురు నాయకులు అభినందనలు తెలిపారు.

# ఇంటర్ ఫలితాలలో జగ్గంపేటఅక్షర కాలేజ్ విజయభేరి

**– ఎంపీసీలో 470 మార్కులకు 465 మార్కులు సాధించిన కాకి కావ్య కీర్తన**

**– ఇంటర్ ఫలితాలలో 81% విద్యార్థుల ఉత్తీర్ణత అక్షర కాలేజ్ ప్రతిభ**



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** ఇంటర్ పరీక్ష ఫలితాలలో జగ్గంపేట అక్షర కాలేజ్ విజయభేరి మోగించింది. జూనియర్ ఇంటర్ 470 మార్కులకు 465 మార్కులు సాధించి జగ్గంపేట నియోజకవర్గం ఫస్ట్ వచ్చిన కాకి కావ్య కీర్తనను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన అక్షరా కాలేజ్ కరస్పాండెంట్ ఆళ్ల రవి కిషోర్, ప్రిన్సి పాల్ నీలం చక్రధర్. 470 మార్కులకు, 465, 464, 463, 462 మార్కులు సాధించిన అక్షర విద్యార్థులు జూనియర్ బైపీసీలో 440కి 429 సాధించిన సారిపల్లి యువనిక, జూనియర్ సీఈసీలో 500 కు 485 మార్కులు సవితల అంజన లను ఘనంగా సత్కరించు శుభాకాంక్షలు తెలియజేశారు. అక్షర కాలేజ్ సెకండియర్ ఇంటర్లో 1000 మార్కులకుగాను 981,980 ,979 వరస మార్కులతో ఇంటర్ విద్యార్థులు విజయదుంబిబి మోగించారనియాజమాన్యం అన్నారు. జూనియర్ ఇంటర్లో400 పైగా మార్కులు 92 మంది విద్యార్థులు సాధించారని సెకండ్ ఇంటర్లో 900 పైగా మార్కులు 72 మంది విద్యార్థులు సాధించారని వీరందరికీ అక్షర కాలేజీ చైర్మన్ పాఠం శెట్టి సతీష్ , కరస్పాండెంట్ ఆళ్ల రవి కిషోర్, ప్రిన్సిపాల్ నీలం చక్రధర్ అక్షర కాలేజ్ సిబ్బంది శు భాకాంక్షలు శుభాకాంక్షలు తెలియజేశారు.

# శనీశ్వరుడుకి భక్తుల తైలాభిషేకాలు



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మ ందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర (శనీశ్వర)స్వామి వారి దేవస్థానంలో శనివారం సందర్భంగా భక్తులు పోటెత్తారు.తెల్లవారుజాము నుండి స్వామి వారికి ప్రాతఃకాల అర్చన నిర్వహించి, అనంతరం భక్తులచే తైలాభిషేకాలు, సర్వ దర్శనములు జరిపించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఇంఛార్జి ఆలయ సహాయ కమిషనర్, కార్య నిర్వహణాధికారి నల్లం సూర్య చక్రధరరావు ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లు చేశారు. తైలాభిషేకముల ద్వారా రూ.1,82,180 అలాగే అన్న ప్రసాదం విరాళాలుగా రూ.49,213 ఆదాయం వచ్చినట్లు ఆయన తెలియజేశారు.

# ఏజెన్సీ 'నిధులు' మైదాన ప్రాంతాలకు తరలిస్తే ఊరుకోం!

– ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా అధికారులు పనితీరు?

– సిపిఎం జిల్లా నాయకురాలు వాణిశ్రీ ఆరోపణలు



రంపచోడవరం, మేజర్‌న్యూస్ : స్థానిక ఎమ్మెల్యే మీద కక్షతో రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలో ఖర్చు చేయాల్సిన నిధులు వేరే నియోజకవర్గాలకు, మైదాన ప్రాంతాల్లో ఖర్చు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు మట్ల వాణిశ్రీ శనివారం పేర్కొన్నారు. ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ (మెటీరియల్ కాంపోనెంట్)40శాతం నిధులను ప్రభుత్వం వేరేనియోజకవర్గాలకు తరలించి రంప చోడవరం (నియోజకవర్గం) ఏజెన్సీ ప్రాంతానికి తీరని ద్రోహం చేస్తుందని వాణిశ్రీ ఆరోపించారు. మెటీరియల్ కాంపోనెంట్ నిధులు రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలో ఖర్చు చేయకుండా స్థానిక ఎమ్మెల్యే మీద కక్షతో మైదాన ప్రాంతాల్లో జిల్లా అధికారులు ఖర్చు చేస్తున్నార న్నారు. అలాగే ఎమ్మెల్యే మీద కక్షలో భాగంగానే రంపచోడవరంలో పిఆర్ అతిథి గృహాన్ని డి ఎల్‌డిఓకు కేటాయించారని పేర్కొన్నారు. ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ (మెటీరియల్ కాంపోనెంట్ ) 40 శాతం నిధులను ప్రభుత్వం వేరే నియోజకవర్గాలు పరిధిలోని మైదాన ప్రాంతాలకు తరలించి, రంపచోడవరం (నియోజకవర్గం) ఏజెన్సీ ప్రాంతానికి తీవ్ర ద్రోహం చేస్తుందన్నారు. మెటీరియల్ కాంపోనెంట్ నిధులు రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలో ఖర్చు పెట్టకుండా స్థానిక ఎమ్మెల్యే మీద కక్షతో వేరే ప్రాంతానికి, వేరే నియోకజవర్గానికి జిల్లా కలెక్టర్, పీ.డి ఖర్చు చేస్తున్నారన్నారు. అలాగే రంపచోడవరంలో ఎమ్మెల్యే మీద కక్షలో భాగంగానే పిఆర్ అతిథి గృహాన్ని డిఎల్‌డిఓకు కేటాయింపు జరిగిందని వాణిశ్రీ తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే మీద కక్షతో రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలో ఖర్చు పెట్టాల్సిన నిధులు వేరే నియోజకవర్గాలకు, మైదాన ప్రాంతాల్లో ఖర్చు పెడితే చూస్తూ ఊరుకునేది లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు మట్ల వాణిశ్రీ పేర్కొన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి మనిషికి వంద రోజులు పని దినాలు కల్పించాలని చట్టం చెప్తుందని, ప్రతి మనిషి ఉపాధి కూలిగా పనిచేసిన దానికి వచ్చిన ఆదాయం నుండి 40 శాతం మెటీరియల్ కాంపోనెంట్ క్రింద సిసి రోడ్లు, బిల్డింగ్స్ ఇతర అభివృద్ధి పనులకు సంపద సృష్టించాలన్నారు. ఆ సొమ్ముతో అభివృద్ధి కార్యక్ర మలు చేయాలని చట్టం చెబుతున్నప్పటికీ, దానికి విరుద్ధంగా రంపచోడవరం నియోజకవర్గంలో మెటీరియల్ కాంపోనెంట్ 40శాతం నిధులను ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, పిడి వేరే నియోజకవర్గాలకు తరలించి, రంపచోడవరం నియోజకవర్గంలో అభివృద్ధి కుంటు పడేలా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. అధికారులుతో పోరాడి నిధులు తీసుకోవాల్సిన స్థానిక ఎమ్మెల్యే ఈవిషయంలో వైఫల్యం చెందారన్నారు.

రంపచోడవరం నియోజకవర్గంలో మెటీరియల్ కాంపోనెంట్ కింద అభివృద్ధి పనులు చేయాల్సిన ఉన్నా, ఇక్కడ శాంక్షన్ ఇవ్వకుండా మెటీరియల్ నిధులు ఖర్చు పెట్టకుండా కావాలనే జిల్లా కలెక్టర్, పిడి కు తెలిసే ఈ తప్పిదం జరుగుతుందన్నారు. ఉపాధి కూలీలు పనిచేసిన చోటే స్థానిక మండలాల్లో యూనిట్‌గా తీసుకొని అభివృద్ధి కార్యక్రమాలకు 40 శాతం నిధులు ఖర్చు పెట్టొచ్చని చట్టం చెప్పుందని, ఇది గైడ్‌లైన్స్‌లో ఉందని, కానీ దీనికి వ్యతిరేకంగా ఎంజిఎన్ఆర్ఇజిఎస్ 40 శాతం మెటీరియల్ నిధుల్ని జిల్లా యంత్రాంగం పక్కదారిలో మళ్ళిస్తున్నారని ఆమె ఆరోపించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి రంపచోడవరం నియోజకవర్గానికి రావాల్సిన నిధుల రాబట్టేందుకు కృషి చేయాలని ఆమె కోరారు. రంపచోడవరం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉన్న పిఆర్ అతిథి గృహాన్ని కావాలనే స్థానిక ఎమ్మెల్యే మీద కక్షతో ఉన్నట్టుండి డి.ఎల్.డి.ఓ కార్యాలయానికి కేటాయించడం జరిగిందని ఆమె ఆరోపించారు. ఇన్ని రోజులు అతిథి గృహం వేరే వారి చేతిలో ఉంటే పట్టించుకోని ప్రభుత్వ అధికారులు స్థానిక ఎమ్మెల్యే పరిపాలనా సౌలభ్యం కోసం తనకు కేటాయించాలని కోరగానే ఉన్నట్టుండి డి.ఎల్.డి.ఓకు ఎలా కేటాయిస్తారని, ఇదంతా ఎమ్మెల్యే మీద కక్షతోనే చేస్తున్నారని, నియోజకవర్గ అభివృద్ధికి అధికార యంత్రాంగం సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# టివిఎస్ రంగారావుకు డాక్టరేట్ ప్రధానం



జగ్గంపేట, మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు గా పని చేస్తున్న టి వి ఎస్ రంగారావు కు గౌరవ డాక్టరేట్ లభించింది మహాత్మ జ్యోతిరావు పూలే గారి జయంతి పురస్కరించుకుని సౌత్ ఆఫ్రికా కు చెందిన ఎపికైజో ప్రాఫిటిక్ బైబిల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో పనిచేస్తున్న వందన యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు పులి ప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం విశాఖపట్నంలో టి వి ఎస్ రంగారావుకు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు రంగారావు జగ్గంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తూ విద్యార్థిని విద్యార్థుల కొరకు తన సొంత నిధులతో పాఠశాల అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారు పలు సామాజిక సేవ తత్పరత కలిగి ఉండడంతో ఆయనకు గౌరవ డాక్టరేట్ ప్రధాన చేయడం జరిగిందని వందన యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు పులి ప్రసాద్ ఈ సందర్భంగా తెలియ జేశారు గౌరవ డాక్టరేట్ అందుకున్న టి వి ఎస్ రంగారావును తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు నామాల కృష్ణ మోహన్, హుస్సర్ బేగం, వివిఎస్ఎన్ మూర్తి, బి బాబురావు, బి శ్రీనివాస్, ఎస్ సూర్యప్రసాద్, ప్రతిభ, శ్రీరామ్ మూర్తి, డి పద్మావతి, సరోజినీ, నాగేంద్ర, కె తాతాజీ, బషీర్ బేగం షేక్, కనకదుర్గ, గంగా భావని, బి వాణి, భాషీర్ షేక్, కె ఎ వి ఎస్ సుబ్రహ్మణ్యం, ప్రదీప్ కుమార్,విద్యార్థిని విద్యార్థులు అభినందనలు తెలియజేశారు

# ప్రకృతి వ్యవసాయ విభాగం వారిచే ఖరీఫ్ యాక్షన్ ప్లాన్‌పై అవగాహన ర్యాలీ



పెరవలి, మేజర్ న్యూస్ : ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ 2025లో భాగంగా ప్రకృతి వ్యవసాయ విభాగం వారిచే ఏప్రిల్ 12వ తేదీ శనివారం పెరవలి మండలం ముక్కామల ఉండ్రాజవరం మండలం తాటిపర్రు గ్రామాలలో కేంద్రీకృత అవగాహన మరియు ప్రేరణాత్మక ప్రచార ర్యాలీలు నిర్వహించారు. ఈ ర్యాలీలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, డ్వాక్రా మహిళలు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కలిసి తాటిపర్రు కాపు రామాలయం నుండి అజ్జరం రోడ్డు వద్ద సొసైటీ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిఆర్పిలు కడలి మౌనిక, మాదే ఇందిర, పెద్దపాటి ఉమామహేశ్వరి, ఎల్ 2 అక్కిన కాశీ విశ్వేశ్వరరావు, మెంటార్ భవాని, ఎంటి ముత్యాలు, తాటిపర్రు సర్పంచ్ కరుటూరి నరేంద్రబాబు, కూటమి నాయకులు అక్కిన గోపాలకృష్ణ, పెండ్యాల గోవిందు, అక్కినరత్నం, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కోరమాండల్‌చే నిత్యవసరాలు పంపిణీ



కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ : రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీ అడబాల ట్రస్ట్ కార్యాలయంలో ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు కోరమండల్ మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా క్లబ్ కార్యదర్శి మల్లీశ్వరి మాట్లాడుతూ తమ సంఘ అధ్యక్షురాలు అయిన వెంకట దుర్గావతి సూచనల మేరకు ప్రతి నెలా ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకులు సమకూరుస్తు న్నామని అన్నారు. సంపద వలన సుఖంగా ఉండొచ్చు గాని ఆనందం ఉండదని ఒక్క సేవలోనే అది లభిస్తుందని అన్నారు. ఆ దిశగానే తమ సంస్థ ప్రజల అవసరాలను గుర్తించి సహాయపడే వేదికగా సేవలు అందిస్తుందని అన్నారు. గ్రంథాలయ విశ్రాంత అధికారి చింతపల్లి సుబ్బారావు మాట్లాడుతూ ఆర్థిక పరిపుష్టి కలిగిన వారందరిలో దానగు ణం ఉండాలని అన్నారు. ఇతరులకు సహాయం చేయడంలో కలిగే సం తృప్తి మరి ఎందులోనూ లభించదని సుబ్బారావు తెలిపారు. ఈ కార్యక్ర మంలో శ్రీదేవి, పద్మ, అడబాల రత్న ప్రసాద్, రాజా, ప్రసాద్ నాయుడు, ఎస్.శ్రీ నగేష్, బుద్ధరాజు సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# బడుగువానిలంకలో వైభవంగా అయ్యప్పస్వామి జన్మ నక్షత్ర వేడుకలు



ఆలమూరు,మేజర్‌న్యూస్ : అయ్యప్ప స్వామి వారి జన్మ నక్షత్ర అయిదవ వార్షికోత్సవం వేడుకలు అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం బడుగువానిలంక గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామివారి పాల్గొన ఉత్తర జన్మ నక్షత్రం సందర్భంగా అయ్యప్పస్వామి భక్తుడు దూలం రవితేజ ఆధ్వర్యంలో ప్రతి ఏటా ఈ గ్రామంలో పూజా కార్యక్రమం వైభవంగా నిర్వహిస్తున్నారు. కడియంకు చెందిన తాడాల వీర వెంకటరావు గురుస్వామి ఆధ్వర్యంలో పూజాది అభిషేకాల కార్యక్రమం ప్రతీ ఏటా వైభవంగా చేపట్టారు. పడాల వెంకటేశ్వరరావు గురుస్వామి పర్యవేక్షణలో దూలం రవితేజ,యెరుబండి మధు ,తమ్మన వెంకన్న బాబు,పడాల గోపాలకృష్ణ ఇతర శిష్య బృందం వేలాది రూపాయల వ్యయంతో ఈ వేడుకలను నిర్వహించారు. వంగలాదిగా అయ్యప్ప స్వామి భక్తులు తరలివచ్చి ఈ వేడుకలను చిలకరించారు 54 కలశాలతో స్వామివారి ఊరేగింపు నిర్వహించారు. అలాగే పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలు,పండ్ల రసాలతో స్వామివారికి భక్తులు విశేష పూజాభిషేకాలు చేపట్టారు. చొప్పెల్ల శివాలయ అర్చకులు యలమంచిలి రాజశేఖర్ శర్మ మంత్రోచ్ఛారణల మధ్య ఈ వేడుకలు జరిగాయి. స్వామియే శరణం అయ్యప్ప శరణ ఘోషలతో మారుమ్రోగాయి.

ఈ వేడుకలకు ఆలమూరు మండలంతో పాటు కడియం, రావులపాలెం తదితర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు, అయ్యప్ప గురుస్వాములు తరలి వచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన గురు స్వాములను రవితేజ ఆధ్వర్యంలో సత్కారాలు జరిగాయి. అత్యంత వైభవంగా జరిగిన ఈ అయ్యప్ప స్వామి వారి నక్షత్ర వేడుకలకు అధిక సంఖ్యలో అయ్యప్ప స్వామి భక్తులు తరలి వచ్చిన వేడుక చివరి వరకూ ఉండి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# భూముల రీసర్వేతో రైతులకు మేలు

– తహశీల్దార్ వెంకటలక్ష్మి



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : భూముల రీ సర్వే తో రైతులకు మేలు జరగ డంతో పాటు భూతగాదా లకు పరిష్కర మవుతుందని పెద్దాపురం తహశీల్దార్ సిహెచ్.వెం కటలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని జె.తిమ్మాపురం గ్రామంలో రీసర్వేపై అవగాహన కల్పిస్తూ తహశీల్దార్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. తహశీల్దార్ తెలుపుతూ రీసర్వేతో భూ వివాదాలు పరిష్కారం లభించడంతో పాటు రైతులు తమ పాస్‌బుక్‌లు, ఆధార్ కార్డ్‌లు, డాక్యుమెంట్లు తెచ్చి, రీ సర్వేకు సహక రించాలని ఆమె తెలిపారు. ఈ రీ సర్వేతో సరిహద్దు తగాదాలు, ప్రభుత్వ భూములు, పరిష్కరిం చుకోవచ్చునని తెలిపారు. జె.తిమ్మా పురం గ్రామంలో 9 టీమ్‌లు ఈ రీసర్వే కార్యక్రమంలో పాల్గొంటా యని, గ్రామ పరిధిలో సుమారు రెండు వేల ఎకరాలు రీసర్వే చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మరియు అన్నవరం దేవస్థానం మాజీ బోర్డు సభ్యులు కందుల విశ్వేశ్వరరావు, కూటమి నాయకులు, గ్రామ నాయకులు, రీసర్వే డిటి భవాని, సర్వేయర్ సామెరు, రెవెన్యూ సిబ్బంది, సర్వే సిబ్బంది, వీఆర్వోయేసుప్రసాద్,సెక్రటరీసుభాని,రైతులు, పాల్గొన్నారు.

# రొటేరియన్ల వ్యక్తిత్వ మార్గం సేవ - డా.రాయుడు





కాకినాడ,మేజర్‌న్యూస్ : ఆధునిక సమాజంలో వ్యక్తి వ్యక్తిగత అభివృద్ధి, ఆధ్యాత్మికత ,ఆరోగ్యం మరియు మానసిక శాంతి మధ్య సమతుల్యత ఎలా సాధించాలో రొటేరియన్లకు నిత్యజీవితంలో ఆచరించడం వల్లే జీవన మార్గం సేవగా ఎంచుకున్నారని శ్రీ లాస్య హాస్పిటల్ అధినేత, ప్రముఖ చర్మ వైద్యులు మరియు మానసిక నిపుణుడు డాక్టర్ త్రిమూర్తులు రాయుడు అన్నారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ సమావేశం క్లబ్ ప్రెసిడెంట్ శిష్లా శ్రీకాంత్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా డాక్టర్ రాయుడు పాల్గొని "ఆధునిక ప్రవచనం– ఏ బిట్ ఆఫ్ ఎవ్రీథింగ్" అనే అంశంపై సుదీర్ఘంగా చేసిన ప్రసంగం రోటరీ సభ్యులను ఆకట్టుకట్టుకుంది. డాక్టర్ రాయుడు ప్రసంగం సభ్యులంద రిలోనూ ఉత్సాహాన్ని ఉల్లాసాన్ని నింపడమే కాక నూతన చైతన్యాన్ని కలిగించిందని అనడంలో సందేహం లేదు. ప్రతి రొటేరియన్ సమాజానికి ఏ విధంగా ఉపయోగపడాలన్న తాపత్రయం వారిలో ఉండడం వల్లే నినాదం కాదని జీవన మార్గంలో ఆచరణే ముఖ్యమన్న దాన్ని ఆచరించి చూపించారని అన్నారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ ఆధ్వర్యంలో శాశ్వత ప్రాజెక్టుల పేరుతో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలే నిదర్శనమైన అన్నారు. మానవసేవే మాధవసేవగా నిత్యము సమాజానికి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సామాజిక బాధ్యతను నెరవేర్చడమే కాక సమిష్టిగా ఐక్యమత్యంతో అద్భుతాలను సృష్టిస్తున్నారని డాక్టర్ రాయుడు ప్రస్తావిం చారు. ఆర్థిక సంపాదనే పరమావధికా కాకుండా జీవిత లక్ష్యాలను నెరవేర్చుకోవడంలో ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను గుర్తు ఎరిగి నడుచుకోవడం ద్వారా ఆర్థిక సంపాదనకు సార్థకత చేకూర్తుందని అన్నారు. ప్రస్తుత కాలంలో సోషల్ మీడియా వల్ల అనేక కొత్త సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని ఆందోళన చెందుతూ అనేక దృష్టాంతరాలను వివరించారు. మానవ జీవితంలో గెలుపు ఓటములు సహజమని అలాగే మంచి చెడులు కూడా నిత్యము ఎదురుగుతాయని వాటిని సక్రమంగా అర్థం చేసుకొని ఆచరణలోకి పెట్టుకుంటే విజయాలు సాధించడం సులభతరం అవుతుందన్నారు. 20 నుండి 55 సంవత్సరాల మధ్య సాగే జీవనం అత్యంత ముఖ్యమని, జీవిత కాలంలో సాధించాల్సిన అమలుకు శ్రద్ధ తీసుకోవడం ద్వారా స్వశక్తితో పైకి రావడమే కాక పలువురికి ఆదర్శప్రాయులుగా నిలుస్తారని చెప్పారు. సమాజంలో ఇన్ని లక్షల మంది ఉన్నప్పటికీ రొటేరియన్లు మార్గదర్శకంగానూ స్ఫూర్తి ప్రదాతలుగాను నిలబడడానికి ఇదే కారణం అని డాక్టర్ రాయుడు ప్రస్తావించారు. మన జీవితం ఎలా ఉండాలో నిర్ణయించుకోవడం మన చేతిలోనే ఉంటుందని వచ్చిన అవకాశాలు సానుకూలంగా అర్థం చేసుకుంటూ ప్రయత్నం చేస్తే గొప్ప వ్యక్తులుగా ఎదుగుతారని చెప్పారు. మోడరన్ జనరేషన్లో అన్ని సందేహాలు అనుమానాలతో జీవనం సాగిస్తూ ఉంటారని అటువంటి వారి పట్ల ప్రత్యేకత తీసుకోవడం ఒక విధంగా ప్రేమ తత్వంతో పేరెంట్స్ మరియు స్నేహితులు బంధువులు దృష్టి సారిస్తే మంచి వ్యక్తులుగా ఎదుగుతారని డాక్టర్ రాయుడు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇతరులఆనందాన్ని కోరుకోవడం ద్వారా వారిలో కూడా నిత్య ఆనందం ఉంటుందని ఈ విషయం ప్రతి రొటేరియన్ లో మనం గమనించవచ్చని ఆయన అన్నారు.డాక్టర్ రాయుడు ని పాస్టర్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ ఎస్.వి.ఎస్.రావు, డాక్టర్ టీవీ బాలకృష్ణ, డాక్టర్ నయన శ్రీరామ్, డాక్టర్ సానా ప్రవీణ్ లు ఘనంగా సత్కరించారు. సమావేశంలో క్లబ్బు కార్యదర్శి దామెర శ్రీకాంత్, అసిస్టెంట్ గవర్నర్ ధన సాగర ప్రసాద్, డాక్టర్ ఎం.చేయూత రవికుమార్, డాక్టర్ సతీష్, లంక సాయిబాబు, బదిరెడ్డి వెంకన్న, నల్లమిల్లి మాచారెడ్డి, డాక్టర్ సతీష్, చార్మినార్ వర్మ, భూపేంద్ర, చోడిశెట్టి పద్దరాజు, జీకే శ్రీనివాస్, వడ్డాది ఆదిత్య, నేతి నాగేశ్వరరావు, చిరంజీవి రెడ్డి, బాల ప్రసాద్, పి.సుబ్రహ్మణ్యేశ్వర రావు ప్రభుతులు పాల్గొన్నారు.

# విశ్వకవి విద్యార్థినికి స్టేట్ ర్యాంక్

## – ఛైర్మన్, డైరెక్టర్లు అభినందనలు






**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం మండలం, దివిలి గ్రామంలో ప్రముఖ విద్యాసంస్థ విశ్వకవి జూనియర్ కాలేజ్ విద్యార్థిని స్టేట్ ర్యాంక్ సాధించిందని, ఛైర్మన్ కంటిబోయిన నూకరాజు, అడ్వైజర్ జె.జె.గురువు, డైరెక్టర్లు అరసవిల్లి శ్రీనుబాబు, కంటిబోయిన నాగచక్రధర్, ప్రిన్సిపల్ వాసంశెట్టి శ్రీనివాసరావులు తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్ శ్రీనుబాబు తెలుపుతూ విశ్వకవి జూనియర్ కాలేజ్ నందు మల్లాడి మంగాదేవి ఎంపిసిలో 464/470, మామిడి అనూష ఎంపిపి 431/471, యడవిల్లి నాగలక్ష్మీ 405/440, ఎ.నాగ శైలజ సిఇసి 415/500, ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 95 శాతం మరియు ప్రథమ సంవత్సరంలో 93శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన మల్లాడి మంగాదేవిని కాలేజ్ ఛైర్మన్ కంటిబోయిన నూకరాజు, జె.జె.గురువు, డైరెక్టర్లు అరసవిల్లి శ్రీనుబాబు, కంటిబోయిన నాగచక్రధర్, ప్రిన్సిపల్ వాసంశెట్టి శ్రీనివాసరావులు ప్రత్యేకంగా అభినందించినవారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఏట వీరేంద్ర కుమార్, లెక్చరర్లు రామారావు, ప్రకాష్, రామం, చిన్నిబాబు, వీరబాబు, రాజేష్, హరిత, తదితరులు పాల్గొన్నారు.

# జీవితంలో చివరి ఘట్టం గౌరవంగా ఉండాలి

## – పూర్తి సౌకర్యాలతో కైలాస భూమి ప్రారంభం



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** చివరిసారిగా వీడ్కోలు పలికే వారికి పూర్తి సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతోనే కైలాస భూమి నిర్మించినట్లు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.కొత్తపేట బోడిపాలెం వంతెన దిగువన సుడిగుండాల పాయ వద్ద ఏర్పాటు చేసిన కైలాస భూమిని ఎంపీ హరీష్ మాధూర్,జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్,ఆకుల రామకృష్ణ, బండారు సంజీవ్ లతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ జీవిత మజిలీలో అంతిమ సంస్కారం కూడా గౌరవప్రదంగా ఉండాలన్నారు. మనిషి జీవితంలో చివరి ఘట్టం పూర్తి సౌకర్యాలతో సాగనంపాలనే ఆలోచన నేడు ఈ కైలాస భూమిని అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు.మరణించిన వ్యక్తి కుటుంబ సభ్యులు మరియు చివరిసారిగా వీడ్కోలు పలకడానికి వచ్చిన వారికి ఎలాంటి అసౌకర్యం లేకుండా కైలాస భూమిని అభివృద్ధి చేసినట్లు పేర్కొన్నారు. గతంలో ఈ ప్రదేశంలో అంత్య క్రియలు చేయడానికి వీలుగా ఉండేది కాదని,అంత్యక్రియల అనంతరం స్నానం చేయడానికి కూడా అవకాశం లేదని చెప్పారు.అటువంటి పరిస్థితి లేకుండా అన్ని సౌకర్యాలతో ఈ కైలాస భూమిని ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామని అన్నారు. అంత్య క్రియలకు నూతన భవనంతో పాటు నాలుగు చక్రాలను ఏర్పాటు చేశామని,స్నానాలకు పూర్తి ఏర్పాట్లు చేసినట్లు,అలాగే అస్థికలను భద్ర పరిచేందుకు లాకర్లను కూడా సిద్ధం చేసినట్లు సత్యానందరావు వివరిం చారు.ఈ కైలాస భూమి అభివృద్ధి చేయడానికి సహకరించిన లైయిన్స్ క్లబ్ సభ్యులు నంబూరి రెడ్డయ్య,బాదం ఐ బ్యాంక్ నిర్వాహకులు బాదం బాల కృష్ణ,కంఠంశెట్టి శ్రీనివాసరావు మరియు దాతలకు ధన్యవాదాలు తెలియ జేశారు.అలాగే ఎంపీ నిధులు ఇచ్చిన హరీష్ మధూర్ కు,నిధులు కేటా యించిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే సత్యానందరావు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ఎంపీ హరీష్ చేతుల మీదుగా కైలాస రథాన్ని ప్రారంభి ంచారు.ఈ కార్యక్ర మంలో సర్పంచ్ బూసి జయలక్ష్మి భాస్కరరావు, చిలువూరి సతీష్ రాజు, పాలూరి సత్యానందం,ముత్యాల బాబ్జీ,ఎంపీటీసీ పల్లి శాంతి,మిద్దే ఆది నారాయణ,ధరణాల రామకృష్ణ,కంఠంశెట్టి చంటి,అయినవిల్లి సత్తిబాబు గౌడ్,బీర ఇస్సాక్ మరియు కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'ఇంటర్' ఫలితాల్లో సత్తా చాటిన గిరి పుత్రిక



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఇంటర్ ఫలితాల్లో రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతానికి చెందిన పి.వి.టి.జి. గిరి జన బాలిక ఒకరు సత్తా చాటారు. 981 మార్కులతో అల్లూరి సీతారామ రాజు జిల్లాలో టాప్‌లో గిరిజన బాలిక హరిచందన నిలిచారు. మారేడుమిల్లి మండలానికి చెందిన పందిరిమామిడి కోట గిరిజన గ్రామానికి చెందిన కదల నారాయణరెడ్డి, వెంకట లక్ష్మిల పెద్ద కుమార్తె కదల హరిచందన సాయిప్రియ ఇంటర్మీ డియట్ ఫలితాల్లో జయ కేతనం ఎగరవేసింది. ఏకంగా 6 సబ్జెక్టులకు 4 సబ్జెక్టుల్లోనే కాకుండా ప్రాక్టికల్స్‌లోను 100 కి 100 శాతం మార్కులతో 98.1శాతం మార్కులు సాధించి అల్లూరి సీతారామరాజు జిల్లాలో అగ్రభాగాన నిలిచింది. పివిటిజి గిరిజన కుటుంబ నేపథ్యం నుండి వచ్చినప్పటికీ, చదువు మీద తనకున్న ఆసక్తిని గమనించిన హరిచందన తల్లిదండ్రులు ఎంతో ప్రోత్సాహిం చారు. ఆ ప్రోత్సాహంతో పదో తరగతిలో రంపచోడవరం ఏపీఆర్ స్కూల్ నుండి జిల్లాలో అత్యధిక మార్కులు సాధించి, వై.రామవరం మండలం పి.ఎర్రగొండ ఏపీఆర్ కాలేజీలో సీటు సాధించి, ప్రస్తుతం ఇంటర్మీడియట్ ఫలితాల్లో 981 మార్కులతో జిల్లాలో టాప్‌లో నిలిచింది. మరింత ఉన్నత చదువులు చదివి, ఉన్నత స్థితికి చేరుకుని, గిరిజనులకు సాయం అందిస్తూ, తనవంతు దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతానని టాపర్ హరిచందన తెలియజేశారు. బంధుమిత్రులు, గ్రామస్తులు, ఏజెన్సీ వాసులు గిరిజన బాలికకు అభినందనలు తెలియజేశారు.తనకృషి ఎంతోమంది గిరిజన విద్యార్థులకు వారు తెలియజేసారు.

## కన్నుల పండుగ జగన్మోహనుడి చక్రస్నానం





**ఆత్రేయపురం, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ర్యాలీ జగన్మోహిని కేశవస్వామివారి కళ్యాణోత్సవంలో భాగంగా శనివారం స్వామివారి చక్ర స్నాన కార్యక్రమం కనుల పండు వుగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం పూర్ణాహుతి తది తర కార్యక్రమాలను పండితుడు శ్రీనివాసుల వెంకటాచార్యులు ఆధ్వర్యంలో అర్చకులు రమణీయంగా జరిపించారు. స్థానిక కాలువ వద్ద జరిగిన ఈ కార్యక్రమం అత్యంతం వైభవంగా జరిగాయి. దీంతో పరిసరాలన్నీ కేశవ నామస్మరణతో ప్రతిధ్వ నించాయి. ఈసందర్భంగా స్వామివారికి దేవస్థానం ఈవో బీవీ రమణమూర్తి దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. కార్య క్రమంలో ఆలయ సిబ్బంది శ్రీనివాస్ దత్తు తదితరులు పాల్గొ న్నారు. నిత్య అన్నదాన పథకానికి హైదరాబాద్‌కు చెందిన దూరి అప్పారావు రూ.10,116లు; దూరి శ్రీనివాస సుబ్ర హ్మణ్య శాస్త్రి సునీత దంపతులు రూ.10,116లు; బందా భవానీశంకర్ భారతి శిరీష దంపతులు రూ.5,116లు విరా ళంగా అందించారు. వీరికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి స్వామివారి చిత్రపటం అందించారు.

## కానూరు హైస్కూల్లో డ్రగ్స్‌పై అవగాహన సదస్సు



**పెరవలి, మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం కానూరు గ్రామంలోని అక్కిన చంద్రయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏప్రిల్ 12వ తేదీ శనివారం డ్రగ్స్ పై అవగాహన సదస్సునిర్వహించారు.కానూరు గ్రామ సర్పంచ్ భావన మధు,ఎంపీటీసీ సభ్యులు కోలా లక్ష్మి సీతయ్య నా యుడు ప్రోత్సాహముతో నవోదయం 2.0లో భాగంగా ఈ అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగినది. ఈ అవగాహన కార్యక్రమంలో నాటు సారాయి, గంజాయి, మొద లగు డ్రగ్స్‌పై అవగాహనకల్పించడంజరిగినది.ఈ కార్యక్రమం లో ఎక్సైజశాఖ సిఐ, ఎస్సై, పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో ఎం.ఎన్.ఆర్ విద్యార్థుల విజయభేరి

**– అన్ని గ్రూపుల్లో అల్ రౌండ్ ప్రతిభ చాటిన విద్యార్థులు**



**అనపర్తి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో స్థానిక ఎం.ఎన్.ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ తాడి సతీష్ రెడ్డి మాట్లాడుతూ ప్రథమ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో 470 మార్కులకు గాను ఎం.దివ్య 464 మార్కులతో టౌన్ ఫస్ట్ సాధించగా, కె.మానస 463, కే.సంధ్య 463, టి.అవినాష్ రెడ్డి 463, వి.హితేంద్ర సాయి ధర్మా రెడ్డి 463 మార్కులతో నలుగురు విద్యార్థులు టౌన్ సెకండ్ ర్యాంక్ సాధించారు. అదేవిధంగా బైపిసి గ్రూపులో 440 మార్కులకు గాను ఓ.జనని శ్రీ 432 మార్కులతో టౌన్ ఫస్ట్ సాధించగా ఎన్.కరుణ 426 మార్కులతో టౌన్ సెకండ్ సాధించామన్నారు. ఇంకా ఎంపీసీ గ్రూపులో వి.స్నేహలత 459, టి.నందిని 455, కె.బాల సాయేంద్ర రెడ్డి 453, జి.కృష్ణవేణి 451, టి,నరేంద్ర 450, పి.గోపాల కృష్ణ సాకేత్ 450 మార్కులు సాధించాలని, 400 పైన అనేకమంది విద్యార్థులు మార్కులు సాధించారని అన్నారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో 1000 మార్కులకు గాను షేక్ సువాన్ బీబీ 985, టి.వినీల దుర్గా మంగాదేవి 981, కె.శ్రావణి 979, వి.గిరిజా మాధురి 975, ఎస్ దుర్గా శైలజ 974, ఎ.కీర్తి 969, ఎ.సాయి సిద్దు 969, పి,గోపిక ప్రియా 965, ఎం.గణేష్ కుమార్ 965, జి.గీత హాసిని 963, టి.నవదీప్ రెడ్డి 963, ఎం.రిషిత 961, జే. జీవనజ్యోతి 958, కె.తేజస్వి 957, ఎన్.అఖిలేశ్వర్ 956, వి.అజయ్ 952 మార్కులు సాధించగా, 900 పైన మార్కులు సాధించినవారు చాలామంది విద్యార్థులు ఉన్నారని అన్నారు. బైపీసీ గ్రూపులో 1000 మార్కులకు గాను ఎన్.యమున 986, ఎన్.లక్ష్మీ ప్రవల్లిక 977, ఎం.నందిని 944, పి.వరసిద్ధి వినాయక కుమారస్వామి మణికంఠ 928, పి.చంద్రిక 914 మార్కులుబీ సీఈసీ గ్రూపులో 1000 మార్కులకు గాను కె.జ్యోతి 931, ఎస్.సురేఖ 930 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ సతీష్ రెడ్డి తెలిపారు. అతి తక్కువ ఫీజులతో, అత్యుత్తమ క్రమశిక్షణతో గ్రామీణ విద్యార్థులతో కూడా కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థులను, అధ్యాపక బృందాన్ని ఎం.ఎన్.ఆర్ విద్యాసంస్థల చైర్మన్ మల్లిడి అనంత సత్యనారాయణ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్.ఎన్.ఆర్ విద్యాసంస్థల వ్యవస్థాపకుడు మల్లిడి నారాయణరెడ్డి, సత్యభామ ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ మల్లిడి మాధవి లత, శ్రీ సాయి మాధవి డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్స్ తేతలి రామభద్రారెడ్డి, ఎన్.నవీన్, ఐఐటి అండ్ మెడికల్ అకాడమీ ఇంచార్జ్ పి.శివయ్య, సత్యభామ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ షేక్ అమన్ రషీద్ మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాల్లో సమస్యలు పరిష్కారానికి కృషి

**– లోతట్టు ప్రాంతాల్లో ఓఎస్డి జగదీష్ అడహల్లి**





**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా వై.రామవరం మండలం పరిధిలోని మారుమూల గిరిజన గ్రామాల్లో ఓఎస్డి జగదీష్ అడహల్లి పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. బొడ్డగండి గ్రామపంచాయతీ పరిధిలోని బొడ్డగండి, కల్లెపుగొంది, నాగలోవ, అంటిలోవ, రాకోట గ్రామాలలో రంపచోడవరం ఓఎస్‌డి జగదీష్ ఆడహల్లి పర్యటించి, గ్రామస్తులతో సమావేశాలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఓఎస్‌డి జగదీష్ హడహల్లి మాట్లాడుతూ మారుమూల గిరిజన గ్రామాలలో అభివృద్ధి జరగాలంటే అధికారులు రావాలని, అధికారులు రావాలంటే మావోయిస్టులు ఉండకూడదని అప్పుడే అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. అధికారులు వస్తేనే రోడ్లు, పక్క గృహాలు, నీటి సదుపాయాలు ఏర్పాటు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. మావోయిస్టులు రావడం వల్ల అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. మావోయిస్టులు గురించి ఎటువంటి సమాచారం ఉన్నా వెంటనే తెలియజేయాలని కోరారు. యువత బాగా చదువుకొని ఉద్యోగాలు సంపాదిస్తే గిరిజన గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని తెలిపారు. యువతకు ఏటువంటి సమస్య వచ్చినా అల్లూరి సీతారామ రాజు జిల్లా పోలీసు యంత్రాంగం అండగా ఉంటుందని తెలిపారు. గ్రామ సమస్యలను ఐటీడీఏ పిఓ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు తెలియజేశారు. యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా ఉండాలని, వ్యవసాయం, ప్రైవేటు ఉద్యోగాలపై ఆసక్తి పెంచుకోవాలని అప్పుడే గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. అనంతరం గిరిజన గ్రామాల్లో యువతకు వాలీబాల్ కిట్లు, చదువుకున్న పిల్లలకు పుస్తకాలు, పెన్సిల్ కిట్లు,బిస్కెట్లు,చాక్లెట్లుఅందజేసారు. ఈ కార్యక్రమంలో గుర్తేడు ఎస్సై పార్థసారథి, డొంకరాయి ఎస్సై శివకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# అసత్య ఆరోపణలు మానుకోకపోతే బుద్ధి చెబుతాం

**– భూమన కరుణాకర్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి**
**– పొలిట్ బ్యూరో సభ్యులు సుబ్రహ్మణ్యం మండిపాటు**



**కొత్తపేట,మేజర్‌న్యూస్ :** టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించేలా భూమన కరుణాకర్ రెడ్డి చేస్తున్న అసత్య ఆరోపణలు మానుకోకపోతే తగిన బుద్ధి చెబుతామని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం హెచ్చరించారు. మత విద్వేషాలు రెచ్చగొట్టె అసత్య ఆరోపణలు చేస్తున్న భూమన కరుణాకర్ రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సుబ్రహ్మణ్యం డిమాండ్ చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ టీటీడీలో గోమరణాలపై భూమన కరుణాకర్ రెడ్డి అసత్య ప్రచారాలు మానుకోవాలన్నారు. గతంలో భూమన కరుణాకరరెడ్డి వెంకటేశ్వరస్వామి పై తీవ్ర విమర్శలు చేశారన్నారు. కోట్లాదిమంది ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా టీటీడీ పై భూమన కరుణాకర్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. కోటి మంది దేవతలతో సమానంగా భావించే గోమాతలపై కూడా అసత్య ప్రచారాలు చేస్తూ టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించేందుకు కుట్రలు చేయడం మనుకోవాలని అన్నారు. టీటీడీ గోశాలలో ఆవులు వృధాప్య,అనారోగ్య కారణాల రీత్యా నెలకు 10ఆవులు చొప్పున మరణిస్తాయని చెప్పారు. మూడు నెలల కాలంలో 40 ఆవులు చనిపోతే 100 ఆవులు చనిపోయాయి అంటూ కరుణాకరరెడ్డి తప్పుడు ప్రచారం చేశారని అన్నారు. భూమన కరుణాకరరెడి నాస్తికుడు అని తిరుమలలో అన్యమత ప్రచారాన్ని ప్రోత్సహించేవాడని మండిపడ్డారు. కరుణాకరరెడ్డి టీటీడీ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు అనేక కుంభకోణాలు జరిగాయన్నారు. కరుణాకరరెడ్డి అవినీతి అక్రమాలతో టీటీడీ ఖజానాను దారి మళ్లించి కమిషన్లు కొట్టేశారని ఆరోపించారు. ఇకనైనా టీటీడీ పై తప్పుడు ప్రచారాలు మానుకోకపోతే తగిన బుద్ధి చెబుతామని సుబ్రహ్మణ్యం హెచ్చరించారు.

# చిరస్మరణీయుడు కుంజా బొజ్జి..



**కూనవరం,మేజర్‌న్యూస్ :** మాజీ ఎమ్మెల్యే కుంజా బొజ్జి 4వ వర్ధంతి సభ స్థానిక సీపీఎం పార్టీ కార్యాలయం నిర్వహించారు. ఈకార్యక్రమంలో గడ్డిపాటి షణ్ముకేశ్వరావు ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీపీఎం మండల కార్యదర్శి బాబు బొర్రయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు. మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నపుడు భద్రాచలం ఎమ్మెల్యే గా 3సార్లు పని చేసారని అన్నారు. గిరిజన హక్కుల కోసం, పొడుభూములు కోసం 1/70చట్టం, పోలవరం నిర్వసితుల కోసం అలుపెరగని పోరాటాలు చేసారని అన్నారు. 3 సార్లు ఎమ్మెల్యే గా గెలిచినా సాధారణ జీవితాన్ని గడిపే వారని అన్నారు. అటువంటి నాయకుడు రాష్ట్రం కాదు దేశం మొత్తం మీద ఎక్కడ వెతికినా దొరకరని అన్నారు. మచ్చ లేని నాయకుడు కుంజా బొజ్జి అని అన్నారు. అటువంటి నాయకులను ఆదర్శంగా తీసుకొని పోరాట పటిమతో ముందుకు సాగాలని అన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు తలగాని నాగరాజు,నోముల సత్యనారాయణ,తాళ్లూరి శ్రీనివాసరావు, యూసుఫ్, కొండా ఈశ్వర్లు, సుధా రాణి తదితరులు పాల్గొన్నారు.

# శక్తి యాప్, గుడ్ టచ్ - బ్యాడ్ టచ్‌పై అవగాహన కార్యక్రమం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ ఆదేశాల మేరకు కాకినాడ జిల్లాలోని వివిధ పాఠశాలల్లో గుడ్ టచ్ – బ్యాడ్ టచ్, మహిళల భద్రతకై రూపొందించిన శక్తి యాప్ గురించి అవగాహన కార్యక్రమలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం కాకినాడ జిల్లాలో కాకినాడ పట్టణం ఇంద్రపాలెం మౌంట్ కార్మెల్ హై స్కూల్, జగన్నాయకపూర్ బిఆర్‌ఎంజిసిహెచ్ గర్ల్స్ హై స్కూల్, కొవ్వాడలో జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్ నందు శక్తి యాప్ & శక్తి టీమ్స్ గురించి వివరించారు. శక్తి టీం లో భాగంగా అధ్యాపకులతో కూడిన కోర్ టీం మరియు విద్యార్థులతో కూడిన శక్తి వారియర్ టీం ను ఏర్పాటు చేశారు. వీటితో పాటు గుడ్ టచ్ – బ్యాడ్ టచ్, కెరియర్ పట్ల ఉండాల్సిన బాధ్యత మరియు మహిళలు బాలికల రక్షణ కోసం అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించాల్సిన టోల్ ఫ్రీ నంబర్ 112 మరియు జిల్లా పోలీస్ వాట్సాప్ నెంబర్ 9494 933 233 సంప్రదించాల్సిందిగా తెలిపారు. కాకినాడ మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.రామచంద్రరావు ఆధ్వర్యములో ఈ కార్యక్రమములు జరుగుచున్నవి.

# ఆకట్టుకున్న 'టైగర్ ట్రయంప్-2025'









**కాకినాడ, మేజర్‌న్యూస్ :** భారత్–అమెరికా త్రివిధ దళాలు సంయుక్తంగా నిర్వహించిన 'టైగర్ ట్రయంప్–2025' యుద్ధ విన్యాసాలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. ఇరు దేశాలకు చెందిన సైనికులు సముద్రం వైపు నుంచి నౌకలు, హెలికాప్టర్ల ద్వారా రావడం, తీర రక్షణ చర్యలు వంటి సైనిక విన్యాసాలు,విపత్తుల సమయంలో తీసుకునే చర్యలు, వైద్య శిబిరాలకు సైనికులను హెలికాప్టర్ల ద్వారా తరలించడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. కాకినాడ తీరంలో 8వ తేదీ నుంచి మొదలైన ఈ విన్యాసాలు ముగింపు దశకు చేరాయి. తుది వేడుకలను అమెరికా నౌక యుఎస్ఎస్ కామ్‌స్టాక్‌పై ఆదివారం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో నాలుగు నౌకలు, ఏడు విమానాలతోపాటు ఇరు దేశాలకు చెందిన మూడు వేలమంది సైనికులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

**- ఏపీజేఏసీ చైర్మన్ బొప్పరాజు**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కరానికి ఎపిజెఎసి అమరావతి ఎల్లాప్పుడు అండగా ఉంటుందని ఎపి జెఎసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

కాకినాడ అర్బన్ తహాశీల్దార్ కార్యాలయం ఆవరణలో గల రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఎంప్లాయిస్ అసోసియేషన్ పెన్షనర్స్ భవనంను ఎపి జెఎసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు శనివారం సందర్శి ంచారు. పెన్షనర్స్ భవనానికి విచ్చేసిన ఎపి జెఎసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లుకు పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పిఎన్ఎస్ఎన్ పి.శాస్త్రి, అధ్యక్షులు కె.పద్మనాభం, ప్రధాన కార్యదర్శి నూకరాజు, సభ్యులు ఘనస్వాగతం పలికారు. ముందుగా పెన్షనర్స్ పితామహుడు నకారా విగ్రహానికి ఎపి జెఎసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం సంఘం అధ్యక్షులు కె.పద్మనాభం అధ్యక్షతన జరిగిన సభలో ఎపి జెఎసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో గత నెల 23న ప్రవేశపెట్టి ఆమోదించిన ద్రవ్య వినిమయ బిల్లుపై ఆందోళన చెందవలసిన అవసరము లేదని, పించనుధారులకు ఇబ్బంది కలిగిన పక్షంలో ఎపి జెఎసి ముందుండి పోరాటం చేస్తుందని పెన్షనర్లకు భరోసా ఇచ్చారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు శాస్త్రి మట్లాడుతూ పించనుదారుల సమస్యలపై కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన బిల్లుపై ఈనెల 14న ఢిల్లీలో జరిగే సమావేశానికి హాజరై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాల సీతారామన్‌ను కలిసి వినతిపత్రం ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా బొప్పరాజు వెంకటేశ్వర్లును సంఘం సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సమావే శంలో ఎపిజెఎసి రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు ఫణిపేర్రాజు, రాజేష్. ఎన్.శ్రీనివాసరావు, దుర్గాప్రసాద్, రామ్మోహన్, ఎన్.వెంకట్రావు, కొప్పర్తి రాంబాబు, ఆదినారాయణరావు, ప్రసాదరావు, భాస్కరరరావు, అజీజుల్లా,సాజిదా,ఇబ్రహీం, విశ్వేశ్వర రావు, నరసింహారావు, అర్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# సాక్షి జర్నలిస్టులపై అక్రమ కేసులను ఎత్తివేయాలి

**- సిటి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ధర్నా**




**కాకినాడ, మేజర్ న్యూస్ :** సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డితో పాటుగా మరో ఆరుగురుపై నమోదు చేసిన అక్రమ కేసులను ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ కాకినాడలో జర్నలిస్టులు ధర్నా చేశారు. సిటి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన ధర్నాలో ఎపిడబ్ల్యూఎఫ్, ఎపియూడబ్ల్యూజె, జాప్ సంఘాలకు చెందిన జర్నలిస్టు ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట్రావ్‌కు వినతి పత్రం అందజేశారు. నిజాలను నిర్భయంగా వార్త రూపంలో ప్రజలకు తెలియజేసే జర్నలిస్టుల మీద కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టడం సరికాదని నాయకులు ఖండించారు.

# కవల పిల్లలను ముద్దు చేసిన మంత్రి సుభాష్

**- ఆర్థిక సహాయం, ఆట పరికరాలు అందజేత**



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** నిత్యం పని ఒత్తిడితో క్షణం తీరిక లేకుండా గడిపే మంత్రి సుభాష్ ఇటీవలే పుట్టిన కవల పిల్లలను చూసి ముద్దు చేశారు. కొంత సమయం బోసి నవ్వుల చిన్నారులతో గడిపి సేద తీరారు. ఈ సంఘటన రామచంద్రపురం గుబ్బలవారి పేటలో చోటుచేసుకుంది. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రిగా వాసంశెట్టి సుభాష్ తన దైనందిన జీవితంలో బిజీ బిజీగా గడుపుతుంటారు. ఎంత పని ఒత్తిడిలో ఉన్నా నియోజవర్గంలోని ప్రజల్లో ఏ ఒకరి కష్టం వచ్చినా, నేనున్నా అంటూ వెళ్లి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకోవడం ఆయనకు అలవాటుగా మారింది. ఇలా చెయ్యటం తనకు చాలా సంతృప్తిని ఇస్తుంది అంటారు మంత్రి సుభాష్. ఇదే కోవలో శనివారం సాయంత్రం గుబ్బలవారి పేటలో ఇటీవల వాసంశెట్టి లక్ష్మీకుమారి ఇద్దరు కవల పిల్లలకు జన్మనిచ్చారు. ఆమెను పరామర్శించేందుకు మంత్రి సుభాష్ వెళ్లి కొద్దిసేపు సామాన్య వ్యక్తిలా మారిపోయారు. ఇరువురు కవల చిన్నారులను చూసి సంతోషంతో ఎత్తుకొని కొంచం సేపు ముద్దు చేశారు. దీంతో ఆ కుటుంబ సభ్యులు, మంత్రి వెంట ఉన్న కూటమి నాయకులు కొంతసేపు ముసి ముసిగా నవ్వుకున్నారు. రాష్ట్రానికి మంత్రి అయినా తానూ ఒక తండ్రే కదా, పైగా మంత్రి సుభాష్‌కి కూడా కవల పిల్లలు అంటూ గుర్తు చేసుకున్నారు. అనంతరం మంత్రి సుభాష్ లక్ష్మీ కుమారి ఆర్థిక పరిస్థితి తెలుసుకొని వెంటనే రూ.10 వేలు ఆర్థిక సహాయం చేసి, పిల్లల ఆటల పరికరాలు అందించారు. చిన్నారులను వేసవి దృష్ట్యా జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. ఏ సమస్య వచ్చినా తానున్నానంటూ భరోసా ఇచ్చారు. అనుకోని విదంగా జరిగిన ఈ సంఘటన పట్ల స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

# వైభవంగా వేంకటేశ్వరుని కల్యాణం



**ఎటపాక, మేజర్ న్యూస్ :** అంగరంగ వైభవంగా శ్రీ వేంకటేశ్వరుని కళ్యాణం వైభవంగా జరిగింది. తూర్పుగోదావరి జిల్లా ఎటపాక మం డలం నందిగామ గ్రామంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాలలో శనివారం అంగరంగ వైభవంగా అలివేలు మంగ, పద్మ సమేత శ్రీ వెంకటేశ్వర కల్యాణ మహెూత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. శ్రీనివాసుని కల్యాణాన్ని కనులారా చూసి భక్తులు పరవశించిపోయారు. ఈ వేడుకను తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మధ్యాహ్నం 2 గంటలకు ఆలయం నుంచి, అలివేలు మంగ, పద్మ సమేత వెంకటేశ్వర స్వామివారిని పల్లకిలో ప్రత్యేకంగా కల్యాణ మండపానికి తీసుకొచ్చారు. రక్షణ కంకణం, యావోనితధారణం చేసి బెల్లం,పెరుగు,తేనె కలిపిన నైవేద్యంతో మధుపర్కం కార్యక్రమం నిర్వహించారు. కల్యాణంలో ముఖ్య ఘటమైన అలివేలు మంగ, పద్మావతి వెంకటేశ్వర స్వామివారికి జీలకర్ర, బెల్లం పెట్టి అనంతరం మాంగళ్య ధారణ జరిపించారు. నూతన వధువు వరులకు భక్తులు కట్న కానుకలు సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కల్యాణ వేడుకను శ్రీ సుబ్రహ్మణ్య శర్మ చే నిర్వహించారు. భక్తుల కొరకు గ్రామస్తులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కల్యాణ మహెూత్సవం సందర్భంగా భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

# ప్రతి ఇంటికి ఒక పారిశ్రామికవేత్త లక్ష్యం

- ఎం.ఎస్.ఎం.ఈ. లతో నిరుద్యోగులకు స్వయం ఉపాధి
- కోనసీమ పారిశ్రామికాభివృద్ధికి తొలి అడుగు
- ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ప్రారంభించిన మంత్రి సుభాష్



**మండపేట, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను రూపుమాపి, ఇంటికొక పారిశ్రామికవేత్తను తయారు చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. శనివారం మండపేట నియోజకవర్గం చెల్లూరులో చిన్న సూక్ష్మ మధ్యతరగతి (ఎం.ఎస్.ఎం.ఈ.) ద్వారా ఏర్పాటుచేసిన ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను మంత్రి సుభాష్ చేతుల మీదుగా ప్రారంభించారు. చిన్న, సూక్ష్మ,మధ్య తరహా పరిశ్రమలు( ఎమ్మెస్ ఎంఈ)ల ఏర్పాటు ద్వారా నిరుద్యోగ యువతను ప్రోత్సహించి వారి ద్వారా పరిశ్రమలు ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో తొలిసారిగా ఈ ప్రాజెక్టు ఈరోజు ప్రారంభించామన్నారు. ఒక పక్క ప్రభుత్వ ఉద్యోగాల నియామక ప్రక్రియ చేపడుతూనే మరో ప్రక్క నిరుద్యోగులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే ప్రక్రియ కొనసాగుతు ందన్నారు. రాష్ట్రంలో ఈజీ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను కూటమి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. పురుషులతో పాటు సమానంగా ఏడాదికి లక్షా 75 వేల మంది మహిళ పారిశ్రామికవేత్తలను తయారు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. చిన్న, సూక్ష్మ, మధ్యతరహా ద్వారా పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు 32 మంది ముందుకు రాగా, తొలి పరిశ్రమగా స్నాకేత్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను ప్రారంభిం చామన్నారు. పరిశ్రమలు ఎలా ప్రారంభించాలి అనే వారి కోసం 'శుభాకాంక్ష' వేదిక టీమ్ ఏర్పాటుచేసి పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన సర్వీసును ఉచితంగా అందిస్తున్నామన్నారు. పరిశ్రమలు స్థాపించాలనే ఆలోచన ఉండి, ఆర్థిక స్తోమత లేని వారికి "శుభాకాంక్ష" టీమ్ సభ్యులు అందుబాటులో ఉండి, పరిశ్రమల ఏర్పాటు, రుణం పొందే విధానం ఇతర వివరాలు అందిస్తారన్నారు. రామచంద్రపురం లోని తన క్యాంపు కార్యాలయంలో ప్రతి 15 రోజులకు ఒకసారి సమావేశం ఏర్పాటు చేసి పరిశ్రమలు ఏర్పాటుపై అవగాహన కల్పిస్తామన్నారు.

ఈ పరిశ్రమ ఏర్పాటుతో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పారిశ్రామిక పునరుజ్జీవన దిశగా అడుగులు వేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పరిశ్రమ ఏర్పాటు ద్వారా పదిమందికి ఉపాధి కల్పించడం అభినందనీయమని మంత్రి సుభాష్ యూనిట్ నిర్వాహకులను అభినందించారు. ప్రాజెక్ట్ ఏర్పాటుకు సహకరించిన గీతార్థా టాక్స్ కన్సల్టింగ్ వ్యవస్థాపకులు మణికంఠ, టీంసభ్యులను మంత్రి సుభాష్ ప్రత్యేకంగా అభినందించారు. ఈకార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధమ చికిత్సకు శిక్షణ

**- జిల్లా కలెక్టర్ ప్రశాంతి**




**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో కార్డియోపల్మోనరీ పునరుజ్జీవనం పై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తూన్నట్లు జిల్లా కలెక్టర్/ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు పి ప్రశాంతి తెలియచేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తూర్పుగోదావరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలోని రెడ్ క్రాస్ కార్యాలయంలో శనివారం ప్రధమ చికిత్స శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు రెడ్ క్రాస్ జిల్లా కోఆర్డినేటర్ పాగోటి రాంబాబు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ ఇకమీదట నెలకు రెండు సార్లు చొప్పున ట్రైనింగ్ నిర్వహిస్తామని, ప్రధమ చికిత్స శిక్షణ కొరకు 9676322350 నెంబర్ ను సంప్రదించాలని ఆమె తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇటువంటి శిక్షణ పొందటం వలన ఆకస్మాత్తుగా గుండె ఆగిన వారికి సిపిఆర్ చెయ్యడం వలన విలువైన ప్రాణాలని కాపాడ గలుగుతామని తెలిపారు. రెడ్ క్రాస్ క్రియాశీలక సభ్యులు డాక్టర్ జి ఎన్ విఏ బి ఎస్ మహాలక్ష్మి మాట్లాడుతూ జిల్లా రెడ్ క్రాస్ ప్రెసిడెంట్ పి.ప్రశాంతి సూచనల మేరకు విద్యాసంస్థలలో ఉచితంగా ప్రథమ చికిత్స పై అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సభ్యులు కె వి రమణ, ప్రథమ చికిత్స శిక్షకుడు చిన్ని సత్యన్నారాయణ, పద్మ లు పాల్గొనీ శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. ట్రైనింగ్ పొందిన అభ్యర్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేస్తూ అభినందించారు.